నాలుగు పేజీలు అ.పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైద్రాబాద్ 19-5-55 గురువారం

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా అ.పి. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మేనేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925
రిజిష్టర్డు H నెం. 45
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.
సంపుటము 8
సంచిక 113

నబార్డినేట్ కాంగ్రెస్ కమిటీలఎన్నికలు

పి. ఆర్. ఓ. షెడ్యూలు ప్రకటన

హయిద్రాబాద్, మే 18

నబార్డినేట్ కాంగ్రెస్ కమిటీల ఎన్నికల షెడ్యూలును నేడు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి ప్రకటించారు.

జూన్ 7 నుండి 13 గ్రామ, మొహల్లా కాంగ్రెస్ కమిటీలు, జూన్ 21 నుండి 29 తాలూకా, టౌన్, ఐస్టీ కాంగ్రెస్ కమిటీలు. జూలై 7 జిల్లా కాంగ్రెస్ కమిటీల ఎన్నిక అవుతాయి-

గోవావిముక్తిఉద్యమ విజయానికై అఖిలపక్ష ఏకోన్ముఖ కృషి

గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు

రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

కర్నూలు, మే 18

గ్రామ ప్రణాళిక ఎన్నికలు సిద్ధం చేయవలసి వచ్చినా దాని ప్రాథమిక అశయం వ్యవసాయ ఉత్పత్తులను గ్రామీణ ఉద్యోగ అవకాశాలను హెచ్చించేదయి ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ ప్లానింగ్ కమిషన్ ఒక సర్క్యులర్‌లో తెలిపినది-

రాష్ట్రప్రభుత్వాలు పరిశీలించవలసిన మిగతా అంశాలు బహు ప్రయోజనములు గల సహకార సంస్థల స్థాపన ప్రస్తుత సహకార సంస్థల అభివృద్ధి పరచుట గ్రామ రాకపోకల సౌకర్యాల కూడ పరచి స్థానిక అభివృద్ధిపనుల నిర్వహించుట

గ్రామపు అన్ని కుటుంబాల సహకార ఉద్యమంలోనికి తెచ్చుటకు కృషి చేయాలని కమిషన్ సలహా ఇస్తున్నది నమూనా అభివృద్ధికి గాను ప్రతికుటుంబం కొంత కాలాన్ని వినియోగించేలా చేయాలని కోరుతున్నది [యు. పి. ఐ]

ఆసియా వాలీబాల్ ఛాంపియన్ షిప్పు

భారత దేశ విజయం

టోక్యో, మే 18

నిన్న జపానుపై ద్వితీయ విజయాన్ని సాధించిన ఇండియా ఆసియా వాలీబాల్ ఛాంపియన్ షిప్పును తప్పక గెలుపొందగలదని నూతి అయినది నిన్న మొదటి ఆటలో జపానును ఇండియా ఓడించినది.

మొదటి రోజున దక్షిణ కొరియాను, రెండవరోజున జాతీయ చైనాను, ఓడించిన జపాను ఈ ఛాంపియన్ షిప్పును పొందుతుందని భావించబడింది దక్షిణ కొరియా జాతీయ చైనాను ఓడించినది

రాజకుమారి అద్భుత కౌర్ భారతీయజట్టును అభినందిస్తూ ఇండియా వాలీబాల్ జట్టు నాయకునికి ఒక సందేశంపంపించింది. "మీ ఘన విజయానికి ఇండియా గర్విస్తున్నది" అని ఆమె పేర్కొన్నది

ఒకేయూనిట్‌గ విశాలాంధ్ర యేర్పడాలి

పదవులకోసం రాజకీయజ్ఞుల ప్రాకులాటలను ప్రజలుసాగనీయరని

డా॥ లంకసుందరం ప్రకటన

హయిద్రాబాదు, మే 18

వెనుకటి ఆంధ్రప్రభుత్వం రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌కు నివేదిక సమర్పించినప్పుడు ఒకేగవర్నరు, ఒకే హైకోర్టు కలిగి హయిద్రాబాదు, సుంటూరుల్లో రెండు పరిపాలనా యూనిట్లు విర్పాటుఅయ్యేట్లు సూచించిందనీ ఒకేశాసనసభ మాత్రమాగాని, ఒకే పరిపాలనా విధానం- ఉదాహరణకు పన్నుల విధానం వంటిది- మాత్రమాగాని నివేదికలో లేదనీ పార్లమెంటు సభ్యుడు అఖిలభారత భాషారాష్ట్ర మహాసభాధ్యక్షుడు డా॥ లంకసుందరం నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాల రెడ్డి ఇటీవల యిక్కడికి వచ్చినప్పుడు హయిద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణంలో ఆంధ్రీలందరు పాల్గొనాలని కోరినట్లు తెలిసి ఉన్నారు నేను డా॥ లంకసుందరం విలేఖరుల గోష్ఠిలో ఇలా తెలిపారు

"ఆంధ్రలోను, హయిద్రాబాదు లోనుకూడా విశాలాంధ్ర భవిష్యత్తు అయా రాజకీయ బలాబలాల మీద వాతావరణంమీద ఆధారపడి ఉండడం దురదృష్టం. రాజకీయ మేధస్సులను యోగించి విమేమో చేయదలచుకున్నట్లయితే తమ న్యాయబద్ధమైన శ్రేయస్సు నాశనమయ్యే సమయములో విశాలాంధ్రీ ప్రజలంటూ ఉన్నారనీ వారు తమ మనస్సులో దెలుకోకుండా రాకుండా చేయగలరనే నిశ్చయమన్నే హయిద్రాబాద్ లోని కర్నూలులోను అధికారాల్లో ఉన్నవారు మర్చిపోయినట్లున్నారు ఒక వంక భాషారాష్ట్రోద్యమాలు సారథి రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ ఏర్పాటు ఉండగా రాజప్రముఖ్ వ్యవస్థ రద్దునుగురించి హయిద్రాబాద్ విభజనను సూచ్చి ఇంకా తేలవలసి ఉండగా ఆంధ్రలోనుహయిద్రాబాదులోను రాజకీయజ్ఞులు రెండు పరిపాలనా యూనిట్లను విధానాలను ఉండాలని సూచిస్తూ తమ అధికారాలను నిలబెట్టుకోడానికి పాటుపడడం ఉత్తరభారత మూడు కోట్ల ఆంధ్రుల యీ వ్యవహారాలను గమనిస్తూనేఉన్నారు ఆంధ్రరాష్ట్రానికి కర్నూలును రాజధానిచేయడం వంటి ప్రయోజకరమైన తప్పుడిపనులనే తిరిగి రాజకీయజ్ఞులు చేయదలచుకున్నారేమో- అది సాగదు విశాలాంధ్ర ఒకే యూనిట్‌గా ఉండాలి రెండు యూనిట్ల విషయంవస్తే రెండురాష్ట్రాల వాదంకూడా బలపడుతుంది మరాట్వాడా భవిష్యత్తుకూడా నష్టపోయేగా తయారౌతుంది రాజప్రముఖ్ గిరీని రద్దు చేయాలన్న పాంచగల కన్నడిగులకు మరో నష్టపోయే ఏర్పడుతుంది- ఆంధ్రులు ఒకే విశాలాంధ్రను కోరితమ కన్నడ మహారాష్ట్ర సోదరులతోపాటు భాషా ప్రయుక్తముగా నూతన భారతచిత్రపటాన్ని తయారు చేసే సాహస కార్యంలో ముందంజ వేయాలి" [యు-పి-ఐ-]

బ్రిటన్ ఎన్నికలు

మొత్తం 1409గురు అభ్యర్థులు

లండన్, మే 18

నిన్నటితో నామినేషన్లు దాఖలు చేసే గడువు ముగియడంతో బ్రిటన్ జనరల్ ఎన్నికలకు 1,409 గురు అభ్యర్థులు నిలబడినారు 1951 ఎన్నికలకంటె వీరిసంఖ్య 33 ఎక్కువ

కన్సర్వేటివ్‌లు వారి సహచరులు మొత్తం 630 పార్లమెంటరీస్థానాలలో 624 స్థానాలకు, కార్మిక పక్షం 620 స్థానాలకు, లిబరల్స్ 110 స్థానాలకు, కమ్యూనిస్టులు 17 స్థానాలకు పోటీ చేస్తున్నారు స్వతంత్రులు 9 గురున్నారు

కామన్సుసభ స్పీకరుగా ఎన్నికైన కన్సర్వేటివ్ ఎం పి మోరిసన్ పార్టీ ప్రమేయంలేని అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు కార్మికపక్షం అతనితో పోటీకి అభ్యర్థిని నిలపలేదు

దక్షిణ వియత్‌నామ్

సైగాన్‌లో చర్చలు

లండన్, మే 18

సైగాన్‌లో యునైటెడ్ స్టేట్సు, ఫ్రాన్సు, బ్రిటన్, దక్షిణవియత్ నామ్‌ల సమావేశం జరుగగలదు దీనికి బ్రిటిష్ ప్రభుత్వమునకు ఆహ్వానము అందినది. కాని ఇంకా దీనిలోపాల్గొనేదీ లేనిదీ బ్రిటిష్ ప్రభుత్వం తెలియరచలేదు

మూడు పక్షాల రాజ్యాలుమరియు దక్షిణ వియత్ నామ్ ప్యారిస్ సంప్రదింపుల ప్రాతిపదికగా ఈసైగాన్ సమావేశంలో చర్చలజరుపగలవు (యు పి. ఐ.)

సోవియట్ వ్యవసాయవేత్తలు

అమెరికా ఆహ్వానం

మాస్కో, మే 18

పదిమంది సోవియట్ వ్యవసాయ నిపుణుల ఈ వేసవిలో యునైటెడ్ స్టేట్సు పర్యటనకుగాను యు ఎస్ ప్రభుత్వం ఆహ్వానించినది

ఇక్కడి జానియర్ అమెరికన్ చార్జ్‌డి అఫేర్స్ సోవియట్ విదేశాంతరాంతానికి అందచేసిన నోట్‌లో జూలై మధ్యనుండి ఆగస్టుమధ్య వరకు వివా మరియు ఇతరవ్యవసాయ క్షేత్రాల చూచుటకు సోవియట్ వ్యవసాయ నిపుణులు రావచ్చునని స్పష్టం చేయబడినది.

సోవియట్ దేశంనుండి రానున్న వ్యవసాయ ప్రతినిధివర్గంవారివివరాలు తెలుపగానే యునైటెడ్ స్టేట్సు అవసరమైన విసాలకు విర్పాటుచేస్తుంది

ఇదే ప్రాతిపదికపై సోవియట్ వ్యవసాయ క్షేత్రాల సందర్శించాలని అమెరికన్‌లు ఉద్దేశిస్తున్నారు [యు పి. ఐ]

శ్రీవర్సు అపహరణకు 10 కొరడా దెబ్బలు

న్యూఢిల్లీ, మే 18

న్యూఢిల్లీ రెసిడెంటు మెజిస్ట్రేట్ శ్రీహర్దయాల్‌సింగ్ ఒక శ్రీ కాదుకుండి ఆమెపర్సును అపహరించినదానికి పురుషోత్తం గోపాల్ (25) అనే వానికి 10 కొరడా దెబ్బల శిక్షను విధించారు

మే 9వ తేదీన శ్రీమతి రాంపాల్ క్వేన్స్ లేవద్దతనకారులోగలలో పాన్సు నవరిస్తుండగా ఆ సమీపంలో నిలబడిన ముద్దాయివర్సుతీసుకొని పరుగుతీశాడు ఆమె కేకలు వేయగా పోలీసులు అతనిని వెంబడించి పట్టుకొన్నారు.

దొంగతనం చేసినట్లు ఒప్పుకొంటూ తనతల్లికి చికిత్స చేయించడానికైడబ్బు అవసరమైనదన్నాడు- మెజిస్ట్రేట్ అది సరియైన పద్ధతి కాదని అన్నాడు.

డా. లంకసుందరం విజ్ఞప్తి

గోవాలో ప్రవేశిస్తున్న సత్యాగ్రహులకు జోహార్లు

హయిద్రాబాద్, మే 18

శ్రీ ఎన్ జి- గోరే నాయక్వాడ గురువారంనాడు గోవాలోనికి ప్రవేశిస్తున్న సత్యాగ్రహుల జట్టునకు నేతృత్వం వహించిన పార్లమెంటు సభ్యులు డా॥ లంకా సుందరం జోహార్లు పలికారు.

పార్లమెంటరీ గోవా కమిటీ అధ్యక్షుడైన పార్లమెంటు సభ్యుడు సూరిగా యీ నెల 21, 22 తేదీల్లో బొంబాయిలో జరుగబోవున్న అఖిల రాజకీయ పక్ష జాతీయ సమ్మేళనానికి విజయవాడ నుండి వెళుతూ డా॥ లంకాసుందరం నేడిక్కడ అగారు. ఈ అఖిల పక్ష జాతీయ సమ్మేళనం తిరిగి మే 28, 29 తేదీల్లో కలకత్తాలోను అ తర్వాత హయిద్రాబాదు, ఢిల్లీల్లోను జరుగుతుంది నలభాగ్ నిరంతర పరిపాలన నుండి గోవాను విముక్తపరచి భారత దేశములో లీనం చేయడానికి తీసుకోవలసి ఉన్న చర్యలను గురించి ఆలోచించే జాతీయ సమ్మేళనంలో ఎస్. ఎ. డాంగే, అశోక మెహతా, నిజలింగప్ప, ఎ కె గోపాలన్, ఫ్రాంక్ అంథోనీ మున్నగు నలుగురు పార్లమెంటరీ గోవా కమిటీ అధ్యక్షులు,

విజృంభిస్తున్న గోవా ఉద్యమం

తిరిగి గోవా ఉద్యమం ఉద్ధృతమౌతున్నది- రేపు శ్రీగోరే నాయక్వాడ సత్యాగ్రహులజట్టు ప్రధానంగా సరిహద్దులు దాటుతున్నది- నిన్న మే కొందరు సత్యాగ్రహులు గోవాలో ప్రవేశించినట్లు వార్తలు వచ్చాయి ప్రజలలో జాతీయోత్సాహము, పోర్చుగీసు అధికారుల్లో అలజడి అధికమౌతున్నాయి ఈ తెల్లవారుజామునే కొందరు సత్యాగ్రహులు దొడాపుర్లు ద్వారా గోవాలో ప్రవేశించారనీ తురకొందరు పెన్నెంపద్ద ధూమి సత్యాగ్రహం చేయడానికి అరోండా మీదుగా గోవాలో ప్రవేశించేందుకు కతరాత్రి బయలుదేరారనీ యీసాయంత్రమే వార్త అందింది పెరిం, మోర్జీ, టార్‌వ్లాం, తెరఖోల్ మున్నగు గ్రామాల్లో యీ ఉదయం నుండీ భారత జాతీయ పతాకాలు ఎగురుతూనే ఉన్నాయట.

సేనాపతి బాపట్ జాగ్రత్త

నేడు గోవాలో సత్యాగ్రహం చేస్తున్న 75సంవత్సరాల వృద్ధ సేనాపతి బాపట్ పట్లఎట్టి అగౌరవమూ జరుగకుండా జాగ్రత్తతీసుకోవాలని కోరుతూ పూనాలోని అఖిలపక్ష గోవా విముక్తి సంఘం నేడు ప్రధానమంత్రులకు తంతినిచ్చారు కూడా.

గోవావిముక్తికి అన్ని రాజకీయ పక్షాలవారు ఏకోన్ముఖ కార్యక్రమాన్ని నిర్వహించాలనీ గోవాలో కూడా వివిధ రాజకీయ పక్షాలమధ్య సయోధ్య ఉండాలనీ ఇండియా గోవా జాతీయ సంస్థలు వికసించి గోవాను పక్కింటిలో జరిగే విదేశీ శక్తులను ఎదిరించాలనీ నేడు డా॥ లంకాసుందరం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంకా ఇలా తెలిపారు

"కైర్యశీలురైన గోవా సత్యాగ్రహులపై పాలాజార్ ప్రభుత్వపు నిరంకుశ హింసాచర్యలు నానాటికీ మితి మీరుతున్నాయి. గోవాను విముక్త పరచడానికి మనదేశంలోని అన్ని పక్షాలూ ఏకోన్ముఖ కార్యక్రమం నిర్వహించాలి ఇన్నాళ్ళు సౌర్వభౌమ రాజ్యంగా పేరుబడిన అనేక దేశాలకు స్వాతంత్ర్యం యిచ్చిన ఇండియాలో గోవాను విడుదలచేయగాని జీవన పద్ధతిపట గాని భావపట్లగాని ఎట్టి లోపమూ ఉండదు. అందువల్ల మన స్వాతంత్ర్యం త్యం ఉండదని ప్రచారంచేసి గోవాన్లను ఇండియాలో లీనీకరణకు వ్యతిరేకంగా తయారు చేయదలచడం పిచ్చి పని గోవాన్లు మనదేశం వచ్చినప్పుడు వారిని మనలో వారికన్నే చూసుకుంటున్నామన్న సంగతి గోవాన్లు ఎరుగనందున ఇప్పుడు గోవా ఉద్యమం విజృంభిస్తున్నది. శాంతియుత విముక్తి పోరాటంలో పాలుపంచుకున్నారు పిల్లలూ కూడా పాల్గొంటున్నారు ఈ ఉద్యమం విజయం పొందాలి రేపు శ్రీ గోరే నాయక్వాడ గోవాలో ప్రవేశించనున్న భారతీయజట్టుకు నాజోహార్లు"

డా॥ లంకసుందరం ఈ రాత్రి రైలులో బొంబాయి వెళ్ళారు

[యు. పి. ఐ]

యువకుని ఆత్మహత్య

సికింద్రాబాద్, మే 18

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ శాఖలోని ఆడిట్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగి శ్రీరంగాచారి మనూరుడు ఒక రివాల్వరుతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు

గృహకలహం ఈ యువకుని ఆత్మహత్యకు కారణమని తెలుస్తున్నది

భరతు బరోడా మహారాణి విడాకులు

ప్యారిస్, మే 18

బరోడాకు చెందిన మహారాణి సీతాదేవి అమెలాయర్ నేపుకోస్టుబవోజరు బరోడా మాజీ మహారాజు ప్రతాప్ సింహజీరావుండి న్యాయారీత్యా విడాకులిప్పించవలసిందిగా కోరారు

కోర్టు అధ్యక్షుడు ఎం చార్లెస్ బార్నట్‌తో వారు కొద్ది నిమిషాలు మాత్రమే కలుసుకొన్నారు.

మాజీమహారాజు కూడ తన లాయరైతో బార్నట్‌ను కలుసుకున్నాడు (యు- పి-ఐ).

కాన్పూరు కార్మికుల సమ్మె పరిస్థితి

కాన్పూర్, మే 18

13000 గురు కార్మికులు 11 రోజులుగా సాగుతున్న పెక్సుటైలుమిల్లుల సమ్మెను కారణ ఉదయం పిప్పుడు పట్టినట్లు యజమానుల సంఘం ప్రకటించినది. పరిస్థితి నిన్నటికంటె బాగుపడింది

తిలోగా గురువారంనాడు పూల్‌బాగ్ వద్ద సభ జరుపుకోవడానికి అధికారులు కార్మికులకు అనుమతి ఇచ్చారు. 144 వ సెక్షన్ అమలులో ఉన్నా ఈఅనుమతి యివ్వబడింది. నగరం ప్రశాంతంగా ఉంది

సమ్మె ప్రారంభమై నేటికి17వరోజు. నేటి ఉదయం పిప్పుకు డ్యూటీకి 12234 మంది కార్మికులు హాజరైనారు సమ్మె జరుపుకున్న పన్నెండు మిల్లుల లో కొంతమంది జరుగుచున్నది వివిధ్ఫేడ్ యూనియన్లవారు సమ్మె జరుపుకున్న వారి సహాయార్థమై విరాళాల సేకరిస్తున్నారు సమ్మెను ప్రారంభించినమిల్లు మజ్దూర్ సభకాని లేక మిల్లులయజమానులుగాని రాజీకై ముందుకు వచ్చు సూచనలు ఇప్పటివరకు లేవు (యు పి ఐ)

నేటి సమాజంలో స్త్రీల పాత్ర

శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ ఖండివాలా ప్రసంగం

ఇందోర్, మే 18

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీ కన్నయిలాల్ ఖండివాల తండ్రావతి గంజిలో కాంగ్రెసు సేవాదళమహిళా సభ్యుల 21 రోజుల శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ స్త్రీ వాలంటీర్లు నేటి సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని, వారు అట్టి శిబిరాలద్వారానే శిక్షణను పొందగలరని అన్నారు

మహిళా వాలంటీర్లు శిక్షణ అనంతరం అయా ప్రాంతాలలో స్త్రీల పునరుద్ధరణ కొరకు కృషిచేస్తారు -

దేశ మంతటినుండి 60 మంది స్త్రీలు వచ్చి ఈ శిబిరంలో పాల్గొంటున్నారు

కాంగ్రెస్ వర్కర్లకు సమగ్ర కార్యక్రమం

నివేదికకై ఉపసంఘం

హయిద్రాబాద్, మే 18

ఎ-ఐ-సి-సి సర్క్యులర్ల ననుసరించి కాంగ్రెస్ కార్యకర్తలకు సమగ్రమైన కార్యక్రమాన్ని తయారు చేయడానికి పి సి సి అధ్యక్షులు శ్రీ కె వి నర్సింగరావునాయుడు నేడొక ఉపసంఘాన్ని విర్పాటుచేశారు

ఈ ఉపసంఘంలో నియమింపబడిన వారు డా॥ ఎం చెన్నారెడ్డి, దేవీ సింగ్ చౌహాన్, వి బి రాజు, జల్లపల్లి కొల్లూరు, మహదేవప్ప రాంపూరే, మహబూబ్ అహ్మద్ ఖాన్, ఎస్ వైద్యనాథన్, ఎస్ చెన్నారెడ్డి

ఈ ఉపసంఘం తమ పనిని ఒక పక్షం రోజుల్లో పూర్తి చేయగలదు. అప్పుడానివేదికఆధారంగా రాష్ట్రస్థాయి పి సి సి కార్యవర్గం ముందుంచబడుతుంది.

చర్చలు ఒకమాదిరి అభివృద్ధితోనే సాగాయి

కాశ్మీర్ చర్చలను గూర్చి కరాచీకివెళ్ళూ పాక్ ప్రధాని మహ్మదలీ వివరణ

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్ సమస్యపై గత నాలుగు రోజులుగా ఢిల్లీ లో సాగిన ఉభయ పక్షాల చర్చలు ఒక మాదిరి అభివృద్ధి కరంగానే ఉన్నాయనీ తాను సంతృప్తితోనే వెళ్లుతున్నాననీ యీ సాయంత్రం పాక్ ప్రధాని మహ్మదలీ విమానాశ్రయంలో విలేఖరులకు తెలిపాడు 19-3రోజు కన్న యీ మారు అనేక నిబంధనలను నడలించే చర్చలు సాగిందడం జరిగినట్లాయన పేర్కొన్నాడు

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి క్రొత్త తోవలాలోచించ బడ్డాయనీ వాటినిగూర్చి తన మిత్రులతో సమాలోచించిన తర్వాత తిరిగి ప్రధాని నెహ్రూను కలుస్తాననీ మహ్మదలీ అన్నాడు

ఈ సాయంత్రం 6-30 లకు పాక్ ప్రధాని బృందం ప్రత్యేక విమానములో కరాచీకి వెళ్ళింది ప్రధాని నెహ్రూ వీడ్కోలిచ్చారు. పండితపంత్, మౌలానా ఆజాద్, రాజాఘజన్‌ఫరలీఖాన్, పలువురు అధికార అనధికార ప్రముఖులు విమానాశ్రయంలో కూడారు. మహ్మదలీ వీరందరివద్ద సెలవు తీసుకొనేముందు గౌరవవందనం స్వీకరించాడు.

ఏదయినా వ్యాధి తీర్చించి పోయి ఉన్నట్లయితే దాన్ని నయంచేయడానికి కొంతకాలం పడుతుంది- అలాగే కాశ్మీర్ సమస్యకూడా ఈ చర్చలు సంతృప్తికరంగా సాగినందుకానందిస్తున్నాను- ఇరువక్షాల వారు యీ సమస్య పరిష్కరించ బడాలన్న కాంక్షతో ఉన్నారు-

అనేక మార్గాలాలోచించ బడ్డాయి- అయినా ఏదీ నిర్ణయింపబడలేదు. తిరిగి యీ చర్చలు కొన్నాళ్ళ తరువాత కొనసాగుతాయి అని మహ్మదలీ నేడు తెలిపాడు

కాశ్మీర్ ప్రజల అభిప్రాయాన్ని రెఫరెండం ద్వారాగాని ప్లెబిసైట్ ద్వారాగాని ఏదోవిధంగా తెల్సుకోకుండా కాశ్మీరు సమస్య పరిష్కారం కావడం జరుగదనీ కాశ్మీరు ప్రజల అభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయరాదనీ మహ్మదలీ పునరుద్ఘాటించాడు- పొరాం దేశీయుల సమస్యపై తూర్పు బెంగాల్‌లో తాము తీసుకొన్న చర్యలు ప్రధాని నెహ్రూకు సంతృప్తి కూర్చాయనీ ఆయన తెలిపాడు-

విద్యా సర్టిఫికెట్లు, సాంస్కృతిక సంబంధాల విషయమైకూడా ఉభయ దేశాలమధ్య ఒప్పందంకుదిరిందని తాను అధికారికంగా విద్యామంత్రుల సంయుక్త ప్రకటన చెబుతుంది.

పాక్ గవర్నర్ జనరల్ జూరిచ్ ప్రయాణం

ఇండోపాక్ ప్రధానుల చర్చాంశాల అమలు మరింత ఆలస్యంకాగల సూచన

న్యూఢిల్లీ, మే 18

పాక్ గవర్నర్ జనరల్ సులాం మహ్మద్ మర్జీ చికిత్స కోసం ఈ వారం బయలుదేరి స్విట్జర్‌లాండ్ (జూరిచ్) వెళ్ళుతాడని తెలుస్తున్నది.

ఇందువల్ల ఇండో - పాక్ ప్రధానుల చర్చల్లో కాశ్మీర్ విషయం కాక ఇతర ప్రధాన విషయాలకు చెందిన అనేకాంశాలు అమలు జరగడానికి ఆలస్యం అవుతుంది

కాందిశీకుల ఆస్తి సమస్య, కాందిశీక వలసలను గురించిన సమస్యల చర్చలను కొనసాగించేందుకు పాక్ గృహమంత్రి ఇస్కందర్ మీర్జా భారత పునరావాసమంత్రి మెహర్‌చంద్ ఖన్నాను కరాచీకి ఆహ్వానించారు గాని పాక్ గవర్నర్ జనరల్ స్విట్జర్లండ్ ప్రయాణంవల్ల యీఆహ్వానం వెనుక పెట్టబడవచ్చునని అనుకుంటున్నారు (యు-పి-ఐ)

పాక్ ప్రధాని వివాహ వ్యవహారం

కరాచి, మే 18

పాకిస్తాన్ ప్రధాని మహ్మద్ అలీ ద్వితీయ వివాహానంతరం చెలరేగిన వాగ్వివాదాలు మరో అంతస్థుకు వెళ్ళినవి.

స్థానిక అడ్వొకేటు ద్వితీయభార్య పాకిస్థాన్ ప్రధాని ద్వితీయభార్య గౌరవార్థం విందుచేసింది అదేఅడ్వొకేటు ప్రథమ భార్య ప్రధాని ప్రథమ భార్య గౌరవార్థం విందు చేయబోతున్నది

అందుద్వితీయ భార్య గౌరవార్థం జరిగిన విందుకు ప్రధానికూడ హాజరైనారు. మొదటి భార్య గౌరవార్థం జరిగేవిందుకు కూడ ప్రధాని హాజరవుతాడా అని కొందరు స్త్రీలు ప్రశ్నిస్తున్నారు.

ఇండోనేషియా ప్రధాని తైవాన్ ప్రయాణం

తైవాన్ చర్చలకైయీ నెలాఖరుకు

న్యూఢిల్లీ, మే 18

ఇండోనేషియా ప్రధాని అలీశాస్త్రామిడియోయీ నెలాఖరుకు తైవాన్ ప్రధానిచౌఎన్‌లైఆహ్వానాన్ని పురస్కరించుకొని తైవాన్ సమస్యా పరిష్కార ప్రయత్నాల నందర్భంగా తైవాను వెళ్ళుతున్నట్లు ఇండోనేషియా రాయబార కార్యాలయం నుండి వార్త అందింది

ప్రస్తుతం భారతప్రతినిధిగా శ్రీ వి కె. కృష్ణమేనన్ పెకింగ్ నుంచిజాల్లో పాల్గొంటూనే ఉన్నారు. ఈ నెలాఖరుకు ఇండియా, ఇండోనేషియాలు కలిసి ఫార్మోసా పరిష్కార మార్గానికి ప్రయత్నాలు చేయవచ్చు

నస్లయిమంత్రి డా॥ ఎం-చెన్నారెడ్డిగారు

విశాఖపట్నం నుండి మే 21న నగరానికి వచ్చి రెండు రోజులుండి తిరిగి విశాఖపట్నం వెళుతారు ఆయన యీ నెలాఖరువరకు అక్కడే ఉంటారు.

వ్యభిచార కారణాలు

శ్రీమతి మైత్రేయబోస్ వివరణ

కలకత్తా, మే 18

దారిద్ర్యం- గృహవసతి సౌకర్యం సరిగా లేకపోవుట, ఫిలింస్టార్, తీవ్రమైన సాంఘిక కట్టుబాట్లు ఆర్థిక దుస్థితి మొదలగు అనేక కారణాలు అసహజ కరమైన రీతుల వృత్తికి బాలికల దింపుతున్నవని సాంఘిక నైతిక ఆరోగ్యపు సలహా కమిటీ ప్రాంతీయ సభ్యురాలు శ్రీమతి మైత్రేయబోస్ తెలుపుతున్నది.

1954 లో ఈ కమిటీ ఏర్పరచబడినప్పటినుండి వ్యభిచార కారణాల కనుగొనుటకయి సర్వే జరుపుచున్నది. ఈ కమిటీ నివేదిక వచ్చేసెప్టెంబర్‌లో సమర్పింపబడగలదు

శ్రీమతి బోస్ వ్యభిచారానికి అన్నిటికన్నా ప్రధానకారణం దారిద్ర్యమని ఆ తర్వాత మానసిక సాంఘిక కారణములు తీసుకొనవలసి ఉంటుందని తెలిపినది. (యు-పి-ఐ-)

చైనాకు వెళ్లిన భారత కార్మిక ప్రతినిధివర్గం

తొమ్మండుగురు సభ్యుల తిరిగిరాక

కలకత్తా, మే 18

చైనీస్ ప్రభుత్వ ఆహ్వానంపై మే దినోత్సవాలలో పాల్గొనడానికి పెకింగ్‌కు వెళ్ళిన 33 భారత ట్రేడ్ యూనియన్ ప్రతినిధులలో 9 మంది తమ నర్గీకరణకాలానికి ముందుగానే కావన్ వచ్చారు.

వీరు ఇక్కడికి రాగానే విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము చైనాలో టోకియో లో ఆసియా కార్మిక సమావేశాలు జరుపుతామని జపాన్ ఒక ప్రతిపాదనను చేసినదని జపాన్ ప్రతినిధివర్గ ప్రతిపాదనను చైనీస్ ప్రభుత్వం బలపరచినదనీ తమకు యీరూపు ముందుగా తెలుపబడనందువల్ల ఆక్షేపణ సూచకంగా సమావేశాన్ని బహిష్కరించామని అన్నారు.

ఈ తొమ్మండుగురు ప్రతినిధులలో అనకపల్లింగ్ (బిహార్) ఉన్నారు [యు. పి. ఐ]

రాష్ట్రచేనేత సలహా సంఘం

పునర్నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 18

పెద్దపల్లి చేనేత సహకార సంఘాధ్యక్షుడు శ్రీ పి. శంకరయ్య, తిరుపురం సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. జి నిళ్ళాంతి, హైద్రాబాద్ చేనేత సహకార సంఘ డైరెక్టర్లు శ్రీ పి. పాపయ్య, యెం నాగయ్యగారలు ఒక సంయుక్త ప్రకటనకిస్తూ రాష్ట్ర చేనేత సలహా సంఘాన్ని పునర్నిర్మించాలని కోరారు.

చేనేత కార్మికుల సంస్థలు, రాష్ట్ర చేనేత సహకార కాంగ్రెసు సంఘములో తమ ప్రాతినిధ్యాన్ని కోరుతున్నవని, కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వం చేనేత కార్మికుల అభిప్రాయాన్ని గుర్తించలేదని వారు పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్రశాసనసభ నిష్పాక్షముగా నిర్ణయించేయబడినదని ఆశిస్తూ ప్రభుత్వం సంఘాన్ని పునర్నిర్మించగోరుతున్నదిగాన ప్రణాళికల్ని అమలుజరపడంలో సలహాలు యివ్వగలవారికి తమప్రాతినిధ్యం యివ్వాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్డ వాడకం

శాలియాల, మే 18

ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వశాఖల్ని అనవసరంగా వాడరాదని పెత్తు ప్రధానమంత్రి చేసిన హెచ్చరిక ఫలితంగా నిన్న సాయంత్రం జరిగిన ఒక అత్యవసరంలో ఒక ప్రభుత్వశాఖకూడ కనిపించలేదు. ఈ సమావేశంలో కాలక్షేపంగా ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్ని అధికారపక్షపు పనికి వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశమున్నందు హెచ్చరిక చేశారు

ఆకస్మాత్తుగా వచ్చిన దగ్గు, జలుబు, తలనొప్పి, కీళ్ళనొప్పులు, జ్వరం, ఆయాసం, ఆకలిలేమి, నీరసం, నిద్రలేమి మొదలగు వ్యాధులకు

సోజన్ దేవి హాస్పిటల్ ఇతర డాక్టర్ల సంప్రదింపుల కంటే పరీక్ష నెంబరు 5 క్షయలో నొల్లవసంతలక్షణ వన్నెండు గంటల లోపల తయ్యారు కాగలవు



మేనేజరు మోహమ్మద్ లేకకార్ఖానా
డాక్టర్ యస్.ఎం.ఇమ్రాన్‌గారు
కండ్లపరీక్షలో స్పెషలిస్టు
సుల్తాన్‌బజార్ హైదరాబాద్-దు
ఫోన్ నెం ——— 5277

హెడ్ ఆఫీసు -
జనతా ఆప్టీషన్స్
నిజాంపాలెస్ రోడ్.
హైదరాబాదు-(ద)

ఉస్మానియా నగర వైశ్యాభివృద్ధి సంఘం ఉ. 9-12 రోజు. మ 12 30 వద్దకు లేదు.

విద్య, సౌఖ్యం

గురువాక్యం 'సుఖం కోరేవానికి విద్య ఎట్లు లభ్యమవుతుంది? విద్యను కోరేవానికి సుఖం ఎట్లు ప్రాప్తంకాగలదు?'

జ్ఞానమును కోరే విద్యార్థి అనేక కష్టములను సహించవలెను. అధ్యయనం చేయవలెను. విద్యకై తపించవలెను. గురు సేవ చేయవలెను. ఆహారమును తగ్గించుకోవలసియుండును. ఇదంతా ఎందుకూ?

విద్యవలని ఆనందం గొప్పదిగదా!

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 మే 19

గురువారము

అమ్మకపు పన్ను

1955 సంవత్సరపు హైద్రాబాద్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) చట్టం మే 14వ తేదీనుండి అమల్లోనికి వచ్చింది. శాసనసభ యొక్క బడ్జెటు సమావేశంలో యీ చట్టం ఆమోదింపబడియుండెను. ఈ చట్టంయొక్క ప్రధానాంశమేమన శాయధాన్యములు మరియు వస్త్రధాన్యములపై పూర్వమువలె గాక రూపాయికి అర్ధణా చొప్పున యేకముఖ అమ్మకం పన్ను విధించబడును. ఈ ధాన్యాలపై బహుళముఖ పన్నుండుట ధరలు తగ్గిపోతున్న యీ రోజుల్లో రైతులకు నష్ట దాయకంగా వుండెను. ఈ సవరణమూలాన వారిపై కొంత భారం తగ్గునని చెప్పవచ్చును. ధాన్యాలలో సాధారణంగా కమిషన్ వ్యాపారం సాగుగాన అభిప్రాయ భేదాలు వివాదాలేర్పడే అవకాశముంది. వీనిని తొలగించుటకై ఏజెంట్లు మరియు ప్రధాన వ్యాపారస్తులలో యెవ్వరు యేవిధంగా పన్ను చెల్లించవలసియుండునో వారి వారి బాధ్యతలేమిటో స్పష్టపరచబడింది.

ప్రవేశ పెట్టబడిన యీ మార్పు రైతులకు తెలియునట్లు ప్రచారము సాగుట అవసరం. లేనిచో మధ్యవర్తులు వారిని మోసపుచ్చే అవకాశ మేర్పడును.

ఈ సవరణచట్టంలో రాష్ట్ర సారాయి, నల్లమందు మరియు గంజాయిపై పన్నుల విధింపు యితర ప్రధానాంశాలు. వీటిపై గూడా మొదటి అమ్మకపు సందర్భంలోనే రూపాయికి మూడుపైసలు మరియు అరుపైసల పన్ను విధించబడుతుంది. అటుతరువాత వ్యాపారస్తులు లైసెన్సు పొందితే చాలు.

కొన్ని సందర్భాలలో వ్యాపారస్తులపై అత్యధిక పన్నులు విధిస్తున్నట్లు ఆరోపణలున్నవి. అందుచే అపీలు ఉత్తర్వుపై అసంతృప్తి కలిగిన యే వ్యాపారస్తుడైనా ట్రిబ్యునల్‌కు అపీలుచేసుకొనే సౌకర్యం కల్పించబడింది. దీనివల్ల వ్యాపారస్తులకు కొంత సంతృప్తి కలుగవచ్చును.

ఇండియా ఆఫీసు గ్రంథాలయం

ఇండియా, పాకిస్థాన్ ఉభయదేశాల విద్యాశాఖా మాత్యులు లండన్‌లోని ఇండియా ఆఫీసు గ్రంథాలయాన్ని ఇండియాకు తరలించుట కంగీకరించినట్లు తెలియవస్తున్నది. అధికార మార్పుజరిగి ఏడుసంవత్సరాలు దాటినా యీ విషయం పరిష్కారం కాకపోవుట పరిశోధనా ప్రియులకు, విద్యావేత్తలకు ఆందోళనకరముగా నుండెను. దేశాన్ని విభజించినట్లు యీ గ్రంథాలయాన్ని కూడ విభజించవలెనని పాకిస్థాన్ పట్టుబట్టకపోవుట ముదావహము. ఇందులో అన్ని భారతీయ భాషల గ్రంథాలు, అనేక తాళపత్ర గ్రంథాలు ఉన్నట్లు తెలుస్తున్నది పాకిస్థాన్‌లోలేని భాషల గ్రంథాలే అధికంగా నున్నవి. ఏ కారణం వలననైతేనేమి పాకిస్థాన్ ప్రభుత్వము కొంతసహృద్భావాన్ని వెల్లడించినదని చెప్పకతప్పదు.

ఈ గ్రంథాలయంలోనున్న పుస్తకాలు మరియు పత్రములు చరిత్ర పరిశోధకులకు విశేషంగా ఉపయోగించ వచ్చును. ఈ గ్రంథాలయాన్ని ఢిల్లీకి తరలించే ఆలోచనయున్నటు వినవస్తున్నది. ముఖ్యమైన రికార్డులు మన్నగునవి ఒకేచోట వుంచుట సమంజసమే. కాని వివిధ భాషల గ్రంథాలు అన్నియు ఢిల్లీలో నుంచుట వల్ల అధికప్రయోజనం కలుగకపోవచ్చును. ఉదాహరణానికి తెనుగు గ్రంథాలు చదువుటకై ఢిల్లీ వెళ్ళుట సాధ్యమైన పని కాదు. అందుచే యే భాషా గ్రంథాలు ఆ ప్రాంతంలోనే వుండుట మేలు. తెనుగు గ్రంథాలు హైద్రాబాద్ నగరంలో నుంచినచో తెనుగు వారందరికీ అందుబాటులో నుండగలవు. ఈ గ్రంథాలు నిజంగా ప్రజల కుపయోగపడవలెనంటే వానిని భాషా వారీగా విభజించి ఆయా ప్రాంతాలకు పంపుట అవసరం. రాష్ట్రీయ ప్రభుత్వాలందుకు సిద్ధంగా లేనియెడల సారస్వత సంస్థలు ముందుకు రాగలవు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వము ఆలోచించ వలెనని మేము కోరుచున్నాము.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు

హైద్రాబాద్, మే 18

హైద్రాబాద్ ముఖ్యమంత్రి సమాచారమంత్రి అగు రామకృష్ణారావుగారు నేడు సమాచార పౌరసంబంధ శాఖ కార్యాలయానికి శోభ ఉదయం వచ్చి వివిధ భాగములలో జరుగుచున్న పనిని తనిఖీ చేశారు- అధికారులే టింగ్ డైరెక్టర్, శ్రీ కాశీపతి దాదాపు 45 నిముషాలసేపు వీరికి తమ కార్యాలయపు సెక్షన్‌లలో జరుగుచున్న పనిని చూపించారు-

(ఎ ఎన్-ఎన్-)

పద్యరూపంలో విడాకుల దరఖాస్తు

బ్యూనస్ ఎయిర్స్, మే 18

బ్యూనస్ ఎయిర్స్ జడ్జియందు ఒక స్త్రీ పద్యరూపంలో విడాకుల దరఖాస్తును పెట్టుకొన్నది. మూడు రోజులలో గా తేలిక భాషలో తిరిగి దరఖాస్తును అందజేయాలని జడ్జి ఆమెకు ఉత్తర్వు చేశాడు.

రెండవ ప్రణాళిక ముసాయిదా

సెప్టెంబర్ ఆఖరువరకు తయారీ

బెంగుళూర్, మే 18

జాతీయ అభివృద్ధి కౌన్సిల్ స్థాయీ సంఘం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను సరిచూచి ఈ సెప్టెంబర్ అనాంతంవరకు విడుదల చేయగలదని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య తెలిపారు-

రాష్ట్ర ప్లానింగ్ మరియు అభివృద్ధి సలహాబోర్డు సమావేశంలో మాట్లాడుతూ తొలిసంవత్సర ప్రణాళిక అమలులో దేశపు జాతీయ ఆదాయం సంవత్సరానికి మూడు శాతము అభివృద్ధి పొందినదని అందరూ భావించినదని తెలిపారు-

ద్వితీయ పంచవర్షప్రణాళిక జాతీయాదాయాన్ని ఐదు శాతము అభివృద్ధిచేయుటకు ఉద్దేశింపబడినది- కేంద్రప్రభుత్వం ఈప్లానుయొక్క వ్యయ వేయి మరియు ప్రభుత్వ విభాగాలపై రు. 5303 కోట్లవ్యయి పరచవలసున్నది- మైసూర్ దీనిపై రు- 100 కోట్ల వ్యయపరచ వచ్చును-

బావిలోపడి ఏడుగురి మరణం

కటక్, మే 18

దెలాంగ్ (పూరీ)కు సమీపంలోగల కోనార్‌లో ఒకబావికి ఏడుగురు బలి అయినారు.

ఈ బావిలో ఒక బకెటు పడినది దీనిని తీయుటకై ఒకరు లోనికి దిగారు కాని ఎంతకు బయటకు రాలేదు ఇతని వెనుకాల అరుగురు బావిలోకి వెళ్ళారు. వారునూ దాదాపు మృత్యువాతపడినారు గ్రామస్తులు దానిలో వయ్యారు ఉన్నదని గగ్గోలు చెందినారు. పోలీసులు ఈ సమాచారాన్ని విని వచ్చి పరిస్థితిని అదుపుచేసినారు బావిలోనుండి అన్ని శవములు వెలికి తీయబడినవి.

(యు. పి-బి)

గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయం

కాశ్మీర్ ప్రభుత్వం పూనిక

శ్రీనగర్, మే 18

గ్రామీణ ప్రాంతములవారికి వైద్య సహాయం లభించుటకై కాశ్మీర్ ప్రభుత్వ సేవ్యాసుల స్పెషలిస్టుల బట్టుకు ఆహ్వానించినది ఆలీఘర్‌లోని గాంధీ క్షేత్ర వైద్యశాల ప్రధాన వైద్య అధికారి డాక్టర్ మోహన్ లాల్ నాయకత్వంలో ఈ బట్టు కాశ్మీర్ లోయలో రెండు నెలలపాటు జిల్లా నెలవుండి పనిచేస్తుంది. ఈ వైద్యులదళ మునకు సహాయముగా స్థానికవైద్యులు పనిచేస్తారు రాష్ట్ర ప్రభుత్వం ఆవరేషనులకై మూరుపడకలను తీసి స్థానము ఇస్తున్నది వీరవారికి ఉచిత భోజన వసతి ఉండగలదు. (యు పి-బి)

మద్యపానం, వ్యభిచారం రెండూ వేరే

మద్యనిషేధాన్ని మలుపరచడం ప్రభుత్వ తొలి కర్తవ్యమని శ్రీ కోదండ రావు

హైద్రాబాద్, మే 18

భారత ప్రభుత్వం మద్యనిషేధ మును గూర్చి ఎక్కువ పట్టుపట్ల వహించుటలేదని రాష్ట్రాలకు క్రమంగా మద్యనిషేధాన్ని అవలంబించవలసినదిగా కోరినదని మద్యనిషేధ విచారణ కమిటీ సభ్యులలో ఒకరగు పి కోదండరావు గారు తెలిపారు.

మద్యనిషేధాన్ని గూర్చి కేంద్ర ప్రభుత్వం ఎందుకు త్వరపడుటలేదో వివరిస్తూ శ్రీ కోదండరావుగారు కొన్ని రాష్ట్రాలు సారాయి ధరను అతిగా పెంచినందువల్ల దీని త్రాగుడు తగ్గగలదన్న అభిప్రాయాన్ని కలిగి ఉన్నవని అన్నారు కాని ఇది సరియైన సూచనగాదు సారాయి అలవాటు ఒక తడవ పట్టుకొన్నదంటే వదలేదికాదు దీనికి లోనయినవారు తమ కుటుంబం మాడి చస్తుండగా చూస్తూ ఉండగలరు కాని తమ అలవాటును వదలలేరు అని తీర్చారు

ఎక్కువ పాటుపడేవారికి సారాయి పెంచలన పత్తు ద్రవ్యాల కాంట్రాక్టు ఇవ్వడంవల్లనూడా లీడలకిచ్చి చేయడమే అవుతున్నదన్నారు వీరు.

త్రాగుడు వ్యక్తిగతంకన్న శోకమే దీన్ని పరిమితంచేయ నిషేధించడమే ఉత్తమం- కొన్ని రాష్ట్రాలు త్రాగుడు లేని ప్రాంతాలని ఉన్నప్రాంతాలని ప్రత్యేకించడం సరియైనదన్య కాదు

శ్రీ రావుగారు ప్రభుత్వం చేయవలసిన మొదటిపని మద్యమును నిషేధించడమని రాజ్యాంగపు ఆదేశాలు తమవిషయమై స్పష్టంగా నే ఉన్నవని రాజ్యాంగంలో మరేదో చేర్చి ఈ ఆశయానికి భంగంకల్పించడం కూడదనిదని అన్నారు.

అభ్యుదయకరమైన దేశాలలో అక్కడి ప్రభుత్వాలు ఆరోగ్యానికి భంగకరం కానటువంటి బీర్ లాంటి ద్రవ్యాలను నిర్ధంచేయుంది చాలగా ఉచితంగా ఇస్తున్నవని మద్యనిషేధ సందర్భంలో దీనినిగూడా పరిశీలించ వలసిఉన్నదని అన్నారు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ సభ్యులను శ్రీ కోదండరావుగారి ప్రసంగం నిన్న హైద్రాబాద్ కై-ఎం-సి-ఎ-లో గతరాత్రి జరిగినది కార్యదర్శి జార్జ్ థామస్ కృతజ్ఞతలు తెలిపారు.

(యు-పి-బి)

నమష్టి కుటుంబ పద్ధతిలోపాలు

ప్రతి ఒక్కరూ పనిచేయాలని మేజిస్ట్రేటు ఉద్బోధ

అంబాలా, మే 18

అంబాలా జిల్లా మరియు సెషన్సు జడ్జి శ్రీ ఐ ఎం. లాల్ లేడీమార్గరెట్ ఇర్వింగ్ ప్రభుత్వ జారి కామికశిక్షణ పాఠశాలలో చేతివనుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ భారత దేశంలో అనులలోనున్న నమష్టి కుటుంబ విధానం అంతరించాలని అన్నారు. కుటుంబంలో ఒక్కడూ కష్టించి తెచ్చిన దానితో కుటుంబసభ్యులంతా పోషించబడుటంగాక, అందరి సభ్యులందరూ పని పురుషుడు, ప్రతి స్త్రీ, ప్రతిపిల్లవాడూ పనిచేసి కుటుంబాదాయాన్ని అభివృద్ధిచేయాలని ఆయన అన్నారు ఇది అంగీకరించేగాని జాతీయాదాయం పెరగడంగాని, జీవనస్థాయి హెచ్చడం గాని జరగదు.

భారతదేశంలోని స్త్రీలకు పురుషులకంటె యెక్కువ విరామకాలం ఉన్నదని, వారు అనుకూయాన్ని చేతి పనుల ద్వారా కుటుంబాదాయాన్ని పెంపొందించడానికి ఐ ని యోగించాలని ఆయన అన్నారు.

కొవలూరులో ఘర్షణ

ఎనిమిదిమందికి గాయాలు, 26 గురి అరెస్టు

కొవ్వూరు, మే 18

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలోగల కొవలూరు గ్రామంలో గతవారం జరిగిన కొట్లాటలో పలువురికి గాయాలు తగిలినవి ఈ కొట్లాటలో గాయపడిన ఎనుమందుగురు ఎఱ్ఱర్లు అస్పత్రిలోచేర్చబడినారు. పోలీసులు ఈ గ్రామానికి వెళ్ళి విచారణకు ప్రారంభించారు- ఇప్పటివరకు పోరాడుకొన్న ఉభయ పార్టీలకు చెందిన 26 మందిని అరెస్టు చేశారు ఒక భూ వివాద సందర్భంలో ఈఘర్షణ జరిగిందని తెలియుచున్నది.

కశ్మీర్ సమస్యపై చర్చల సంపూర్తి

తిరిగినంప్రదింపుల కొనసాగించేఉద్దేశాన్ని వెల్లడిస్తూ సమష్టి పత్రికా ప్రకటన

న్యూఢిల్లీ, మే 18

కాశ్మీర్ సమస్యపై ఇండో పాక్ సంప్రదింపులు నేటి ఉదయం ముగిసినవి.

నేటిఉదయం 10 నుండి 11-30 గంటలవరకు భారత పాకిస్థాన్ ప్రధానులు సమావేశమైనారు. జనరల్ ఇస్కిందర్ మిర్జా పండిత్ గోవిందవల్లభ పంత్ మౌలానా అబుల్‌కలాంఆజాద్ ఈసంప్రదింపులలో పాల్గొన్నారు నేటి సంప్రదింపుల సూచి త్వరలో ఒక కమ్యూనిక్ వెలువడగలదు.

కాశ్మీర్ సమస్యపై ప్రస్తుతం జరిగిన సంప్రదింపులలో లేవనెత్తబడిన అంశాల ఉభయ దేశాల ప్రభుత్వాలు సమగ్రంగా పరిశీలించిన తర్వాత తిరిగి విషయమై చర్చల జరుపుటకు ఉభయ దేశాల ప్రధానులు అంగీకరించారు

నేడు విడుదల చేయబడిన సమష్టి పత్రికాప్రకటన కాశ్మీర్ సమస్య అన్ని పృష్ఠాలతో చర్చింపబడినదని తెలుపుతున్నది కాశ్మీర్ సమస్య మాత్రమే కాక ఉభయ దేశాలకు సంబంధించిన మొత్తం అంశాల ఇండియా పాకిస్థాన్ ప్రధానులు చర్చించారు- స్నేహపూర్వక వాతావరణంలో ఈచర్చలు జరిగినవి. ఇంకా పరిష్కారం కాకుండా మిగిలి ఉన్న అన్ని వివాదాంశాలపై అంగీకారానికి రావాలన్న ఆకాంక్ష ఈ చర్చలలో గోచరించినది.

ఇండియా పాకిస్థాన్ ప్రధానులు నేడు కొత్తఢిల్లీలో తమవర్చులుపూర్తి చేయబడినతర్వాత విడుదల చేసిన ప్రకటనలో ఈవిధంగా కలదు

పాకిస్థాన్ ప్రధాని మరియు గృహమంత్రి జనరల్ ఇస్కిందర్ మిర్జా భారతప్రధాని విద్యామంత్రి మౌలానా ఆజాద్ గృహమంత్రి పండిత్ పంతులతో మే14నుండి 18 వరకు సంప్రదింపుల జరిపారు- ఈ సంప్రదింపులు సుహృద్భావక వాతావరణంలో సవివరిత ఉభయ దేశాలకు సంబంధించిన అన్ని అంశాలు చర్చలలోకి తీసుకొనబడినవి సకల ఉభయపక్షాలవారు మిగిలి ఉన్న వివాదాంశాలు పరిష్కరించుకొనవలెనే ఆతురతకు కాంక్షను ప్రదర్శించారు- తొలినుష్టి సంప్రదింపులు గాక ఇండియా పాకిస్థాన్ హోం మంత్రులు ప్రత్యేక చర్చల జరిపి కొన్ని నిర్ణయాలకు వచ్చారు- సమష్టి సంప్రదింపులలో కాశ్మీర్‌పై క్షుణ్ణంగా చర్చజరిగినది- తదుపర్చలలో పాడచూపిన అంశాల ఉభయ ప్రభుత్వాలు పూర్తిగా పరిశీలించబడినతర్వాత తిరిగి చర్చలు కొనసాగించుటకు నిర్ణయించబడినది.

(యూ పి- బి)

ఉత్తర దక్షిణ ధ్రువాలు

క్రమంగా వేడి చెందుతున్న వైనం

జినీవా, మే18

ఉత్తరదక్షిణధ్రువాలు వేడి చెందడాన్ని ఇటుపై పూర్తిగా పరిశోధకులు రికార్డుచేయవచ్చును. యూ ఎస్ వాతావరణ బ్యూరో అధ్యక్షుడు ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ గత 50సంవత్సరాలనుండి ఇదిక్రమంగా వేడిచెందుతున్నాయని ఉత్తరధ్రువ ప్రాంతంలో ఒకటికంటుకి గ్రీల ఉష్ణోగ్రత హెచ్చినటులనైంటిస్టులు రికార్డు చేయగలిగారని ఇక్కడ జరుగు క్రమంగా కరిగి నీరు, వాయువు, వేడిచెందుతున్నదని సూచించారు

ప్రస్తుతం 150 కిలోమీటర్ల వ్యాసంలోనే అణుప్రేలుడులవల్ల వాతావరణంలో కలిగే మార్పుల రికార్డు చేయవచ్చును. వర్షాన్ని మరిపించు ఉత్పత్తి చేయుటకుగల ప్రయత్నాలలో ఇప్పటివరకు 98శాతము ప్రోత్సాహకరములుగాలేవు. అడపాతడపా వర్షములు కురిసినవి అని అంత పేర్కొనబడినవి కాని ఈ ప్రయత్నములో మనము ఇంకా విజయమును సాధించగలుగలేదు. (యు పి బి)

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

బహుమతులు పొందిన చిత్రాల వివరాలు

కేన్స్, మే 18

కేన్స్ నగరంలో [ఫ్రాన్స్] జరిగిన "1955 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం"లో అమెరికన్ ఫిలిం సూర్టీకి ప్రథమ బహుమానం ఇవ్వబడింది.

ఈఫిలిం నిర్మాణానికి అయిన వ్యయం అట్టే లేదు. ఎందుకంటే, కథ అంతా న్యూయార్కునగరంలో జరిగినట్లు తీయబడింది. ఒక మానవకథాగా కాదు. ఒకవంతెనమ్మ ప్రేమించుకోవడం తుకథలో ఇతివృత్తం.

కేన్స్ నిర్మాతలు 'మార్టీ'ఫిల్ముకు పలువిధాల కొనియాడారు. సంభాషణలు, డైరెక్షను, నటన అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకున్నారు.

మార్టీని మొదట టెలివిజన్‌లో ప్రదర్శనకోసంపాడేయెఫ్‌స్కీ రచించాడు

'నాడ్ ఎట్ క్లాసు రాజ' అనే ఫిల్ములో అత్యుత్తమంగా నటించినందుకు స్పెన్సర్ ట్రేసీకి, ఆతిరమ్యమైన ఫిల్ముగా 'ఈస్టువిత్ ఈడెన్' అనేదానికిగూడా బహుమానాలు యిచ్చారు. 'ఈస్టువిత్ ఈడెన్' డైరెక్టర్ ఎలీ కజాన్ నైపుణ్యాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈయనకు ఈ సంవత్సరమే హాలీవుడ్‌లో అకాడమీ అవార్డుసూడా వచ్చింది. ఈయన జననం ఇస్తాంబూల్(టర్కీ)

సినిమాస్కోపు పద్ధతిలో నిర్మించబడినఇటాలియన్‌ఫిలిం 'లాస్టు కౌంట్ సెంట్'కు స్పెషల్ జూరీ బహుమానం ఇవ్వబడింది ఈచిత్రం అందరందాలకు, అద్భుతకళ్ళుగ్రహణా విధానానికి బహుమానం ఇచ్చారున్నారు.

భారతచిత్రం 'బూటుపాలిష్'లో నటించిన రాజ్‌కపూర్, శ్యామ్‌ఫిలిం' మార్సెలినో పాన్‌బ్రెడ్'లో నటించిన పాబ్లిటో కాల్వో ఈ యిద్దరు బాలలకు దక్కగా నటించారని ప్రశంసించారు.

ఇక కార్టూన్‌చిత్రాలలో 'బ్లింకిటుల్లాంక్'అనే చిత్రానికి నిర్మించిన నార్మన్‌మెక్ లారెన్‌కు బహుమానం వచ్చింది.

కార్టూన్ మెంటరీచిత్రాలలో ఇటాలీ చిత్రం 'ఇబిల్‌అఫ్‌ఫేయిర్' అత్యుత్తమ చిత్రమన్నారు ప్రెంచి చిత్రం 'లా గ్రాండ్‌పేస్'లో వ్యాఖ్యానం అత్యుత్తమంగా వుందన్నారు

రష్యన్ కార్టూన్‌చిత్రం 'ఇగోర్ బైఅంటోపు'ను ప్రత్యేకంగా ప్రశంసించారు.

అంతర్జాతీయ విమర్శకుల సంఘం వారు బహుమానం 'రాయిసెన్' అనే మెక్సికన్ చిత్రానికిలభించింది.

'మ్యూరెఫేస్ కెజ్ నోరోమే' అనే ప్రెంచిచిత్రాన్ని డైరెక్టుచేసిన జాల్స్ దస్సిన్‌కు, 'మూసో-బలరియన్ చిత్రం' టిహీరోవ్‌అఫ్‌చిప్కా'ను డైరెక్టు చేసిన సెర్జీవాసిలీవ్‌కు కూడా బహుమానాలిచ్చారు.

పూర్తి సంగీతచిత్రం 'రోమియో అండ్ జూలియట్'కు, 'థ్రిగేటుఫామిలీ'అనే చిత్రానికూడా బహుమానాలిచ్చారు ఇవి రెండూరష్యన్ ఫిల్ములు.

ఆంధ్రలో స్త్రీల టైపునింగ్ కాలేజి

కర్నూలు, మే18

వచ్చే జూలైనుండి రాజధానిలో స్త్రీల టైపునింగ్ కళాశాలను నెలకొల్పడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈకళాశాల పాత అర్బన్‌కళాశాల భవనంలో నెలకొల్పబడును.

మొదటిసంవత్సరం 50మంది అభ్యర్థులుండేలా చేర్చుకొన బడుతారు. శిక్షణలో పాఠాలు సదుపాయం,అవసరం మున్నగునవి ఉంటాయి.

ఇదివరకే నుంటూరులో టైపింగు శిక్షణ నిచ్చుచుండే స్త్రీల టైపునింగుకళాశాలఒకటి ఆంధ్రలోఉంది. దానిలో 30 మందికి శిక్షణ గరపబడును.

విద్యాయిస్మారకనిధి కమిటీ

హైద్రాబాద్, మే 18

విద్యాయిస్మారకనిధికి విరాళాలు ప్రోగుచేయుటకు రాష్ట్రఆరోగ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారి అధ్యక్షతన ఏర్పడిన కమిటీ విరాళాల సేకరణకై ప్రత్యేక ఉద్యమాన్ని పారంభించగలదు వచ్చేఒకటి రెండునెలలలో విరాళాలసేకరణ పూర్తిచేయవలెనని ఈకమిటీ ఉద్దేశమైనదని.

శ్రమదానోద్యమం

ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, మే 18

ఈ సంవత్సరం మే నెల రెండవ వారంలోనూ, జూన్ నెల మొదటి వారంలోనూ ఉస్మానాబాద్ జిల్లాలో పాదుదాయకంగాజరిగే శ్రమదానోద్యమ సందర్భంలో ముఖ్యమంత్రి డా॥ వి. రామకృష్ణారావుగారు ఇచ్చిన సందేశంలో ఇలాఉంది. "ఈ తరంలో మనందరికీ ఒకే ఒక లక్ష్యం వుండాలి. అది వీలయినంతవి నిర్మాణాత్మకమైన కార్యక్రమంలోనైనా జీవనం కృషి చెయ్యడం, పరిధిగా సహకరించడం"

"భూదానోద్యమంతరువాత శ్రమదానోద్యమం సంకల్పం జనించింది. మహత్తరమైన ఈ ఉద్యమం పూజ్యశ్రీ ఆచార్య వినోబాభావే నేతృత్వంలో కొనసాగుతున్నది. ఇది ఇండియాలో క్రమేణా సాంఘికజీవనాన్ని పునర్నిర్మించి విజ్ఞానవంతం చేయడంలో దోహదంఇచ్చింది. ఇస్తూవున్నది కూడా భూదానంలోనులు నిజంగా భూములుదున్నేరైతుల లాభాలకు వ్యతిరేకంగా తమ యజమానత్వాన్ని వినియోగించేరోజులు అంతరించాయి కర్మశీలంగా కాయకష్టం హర్షదాయకగౌరవంలభించింది ఇండియాలో నివసిస్తున్న ప్రతిపౌరుడికికూడా ఇచ్చుకు తనహక్కు విధైనప్పటికీ తనకోసము, సంఘంకోసం కృషిచేసి ఒక ఆదర్శాన్ని నెలకొల్పడం పవిత్రధర్మమైవుంది కనుక ఈ సందర్భంలో శ్రమదానము మనచేత పునర్నిర్మాణంలో అత్యంత ప్రధానమైకర్తవ్యం అవుతుంది. స్వయం సహాయమే ఉత్తమ సహాయం అన్న లోకోక్తిని దేశమంతటా ఆచరణలోకివస్తే అనతికాలంలోనే గ్రామాలలో నిత్యజీవితం పచ్చకోరణం కాగలదు.

భూమి భగవత్ప్రసాదితం. అలాంటప్పుడు దానిపై ఏకైక వ్యక్తి ప్రత్యేక హక్కుకు కలిగి ఉండకూడదు కదా అదేవిధంగా ఏ వ్యక్తికూడా తనలాభముకోసం ఆలోచిస్తే ఏనాటికీ పాడాదేయుడుగా ప్రోత్సహించడం జరగదా ఇంకా స్పష్టంగాచెప్పాలంటేసంఘ శ్రేయస్సుకోసం దానివల్ల జాతిసంక్షేమంకోసం అవసరమైనప్పుడు శ్రమదానం చేయకుండా ఉండకూడదు.

జపాన్‌పరిశ్రమలు

మైసూరునుండి పరిశీలనకై ప్రతినిధివర్గం

బెంగుళూర్, మే 18

జపాన్‌లోని కొద్ది పెట్టుబడి పరిశ్రమల పరిశీలించుటకై మైసూర్ ప్రభుత్వం దాదాపు 15 మంది అధికారులు అధికారులతో కూడుకొన్న ఒక ప్రతినిధివర్గాన్ని పంపనున్నది

రాష్ట్ర ముఖ్యమంత్రి హనుమంతయ్య రాష్ట్ర ప్లానింగ్ మరియు డెవలప్‌మెంటుబోర్డు సలహాబోర్డు సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

గ్రామీణ మరియు కొద్ది పెట్టుబడి పరిశ్రమల అభివృద్ధికి జపాన్ విధానాలు అనుసరించాలని వీరు సలహాయిచ్చారు

—డి. శే. డా॥ వెంకటరామారావు

హైద్రాబాద్, మే 18

డా॥ వెంకట్రామారావుగారి మరణంపట్ల తమ విచారాన్ని ప్రకటిస్తూహైద్రాబాదులోఉన్న ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు, ఇతర ఉద్యోగులు కలిసి సంతాప తీర్మానాన్ని చేశారు డా॥ వెంకట్రామారావుగారు ఉస్మానియాఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తూండేవారు ఆయనమహబూబ్ నగర్ జిల్లాస్థితూ దారిలో తమ జీప్ కారుప్రమాదంలో మరణించినట్లు ఇదివరకే ప్రకటింపబడింది.

సోమవారంనాడు ఆసుపత్రిలో పని చేస్తున్న ఉద్యోగులుకలిసి సంతాప తీర్మానాన్ని చేశారు.

వ్యాపారములు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కడ్డారుకేట్లు)

హయిద్రాబాద్ 18-5-1955

120 శేర్ల పల్లా ఒక్కంటికి

జనుపు	180 0-0 197-0-0
వెనక్కు	23-4-0 24-12-0
దొడ్డబియ్యం	31-0-0 31-8 0
సెంబర్లు	33-8-0 35-0-0
సాంబర్లు కొత్తవి	40-0-0 42-0-0
సాంబర్లు	44-0-0 50-0 0
సూళలు	15-0-0 23-0-0
కొట్టెయ్యం	27-0-0 29 8-0
కందులు పెద్దవి	24 8-0 26-13-0
కందులు చిన్నవి	23-5-0 23-12-0
మినుములు	33-0-0 33-7 0
అంగలు	19-0-0 19-4-0
వెనగలు	22-13-0 23 0-0
ఉలవలు	15-0 0 15-8-0
పెల్లం	27-0-0 31-0-0
పెల్లకొన్నలు	17-0-0 20-8-0
మిరపకాయలు	90-0-0 120-0-0
ఉల్లిగడ్డ కొత్తది	6-8-0 7-4 0
చింతపండు	22-0-0 29-0-0
పసుపులు	23-0-0 24-8 0
పెల్లపువ్వులు	52-0-0 53-0-0
ఇలాతిపలుపచిన్నది (నం1కి)	32-8-0
బోధనకక్కటి (నం॥ 1కి)	87-0-0
ఆవుదాలు	25-0-0
పెద్దకందిపప్పు	34-0-0 35 0-0
చిన్నకందిపప్పు	30-0-0 31-0-0
శనగపప్పు	29-0-0
పెసరపప్పు	37 0-0 38-0-0
మినుపపప్పు	52-0-0 54-0-0
అంగపిండి	27-0-0

16 శేర్ల పసుపు

ఫనసలు	6-8-0 7-8-0
మెంతులు	8-0-0 8-4-0
కోసు	3-8-0 4-0-0

12 శేర్ల పసుపు

అల్లం	7-0-0 8-0-0
ఉల్లిగడ్డ	2 0 0 3 8-0
పల్కూనూనె	9-5-0 9-8-0

40 శేర్ల పసుపు

నెయ్యి	85-0-0 100-0-0

పాతుప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయబడినాయి. గిట్టిన వరకు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును

రేడియో

హైద్రాబాదు

411 0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం మే 20

ఉ॥*6 50 సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమసమీక్ష, 7-00 (తె వా), 7-15 వయోలిన్ 7 45 విద్యాసాగర్ గీత్, 8_00 (అం. వా), 8 15 (హిం వా), 8-30 ఎ హెచ్ గూంజాకర్ ఖయాల్ 9-00* ప్రసార సమాప్తి.

మ॥ 12-30 *భక్తిగీతాలు (భ), 12-50 (మ. వా), 1-00 మహిళా సమాజం వార్తానమీక్ష మాంసాహార వంటలు చేపలు ప్రసంగము మహిళా సంక్షేమము కానెంకలు ప్రసంగము తోటపనిసూచనలు గీతావళి 1-45 వయోలిన్ (భ), 1-50 (తె వా), 2-00 *ప్రసార సమాప్తి

సా॥ 5-30 *ఎ హెచ్. గూంజకర్ ఖయాల్ 5-45 విద్యాసాగర్ గీత్ 6-00 మరాఠీలో కార్యక్రమం 6 30 బీన్, కిరాన్ (భ), 6-40 స్థానికప్రకటనలు, 6 45 గ్రామసీమ జానపదగీతాలు 7-00 (తె వా), 7-15 గ్రామసీమ వ్యవసాయ, పశు, ఆరోగ్యవిషయములపై ప్రశ్నల ఉత్తరాలకు జవాబులు 7-45 (క వా), 8-00 మజ్రాన్‌వలె 9-00 (అం వా), 9-15 (ఉ వా), 9-30 వాద్య సంగీతం 10-30* ప్రసారసమాప్తి.

పురుగుల వర్షం

హెన్సింగి, మే 18

మధ్య ఫిన్లండ్‌లోని నాజాకివద్ద పెద్ద గాలితో వర్షం పడగా అనేకవేల పురుగులు కూడ పడినవి. పట్టణం అంతా వర్షంతో పడిన ఈ పురుగులతో నిండిపోయింది.

జనకల్యాణార్థం శ్రీమన్నారాయణ మహాయజ్ఞం 23 మే నుండి 1 జూన్ అనగా [10]పదిరోజులవరకు జరుగగలదు.

స్థానము మాధవ్‌దాస్ జేర (సీతారాంబాగ్) నెం 108 నుండుమల శ్రీమన్నారాయణయజ్ఞము కొనగలదు ఇందులో ప్రసిద్ధ వేదాంత పండితులు ఉపదేశకులు, కథాజ్ఞానకులు మరియు కీర్తనగాయకులు పాల్గొనగలరు.

పూనాలో దొంగ నాణెముల తయారి

పోలీసులచే పట్టుబడి

పూనా, మే 18

అర్ధరూపాయి దొంగనాణెములు తయారుచేసినందులకు కిర్కీపోలీసులు నిన్న ఒకనిని అరెస్టుచేశారు

దాశరథ్ తుకారాంఅనే ఈవ్యక్తి దొంగనాణెములు తయారుచేస్తున్నాడనేసమాచారం తెలియగానే పోలీసులు అతనిపై ఒక కన్నువేసివుంచి అతనిని శోధించి అతనికేబిసుండి 11 డ్రాగన్ అర్ధరూపాయి నాణెములిన్ని స్వాధీనపరచుకొన్నారు

అతనియింటిని శోధించగా దిన్న "మింటు" కనబడింది అన్ని విధాల పరికరాలుకన్నవి. "మింటు"ను స్వాధీనపరచుకొని పోలీసులు అతనిని అరెస్టుచేశారు.

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం

టి.టి.డి. బోర్డుచే రు. 9 లక్షల చెల్లింపు

తిరుపతి, మే 18

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, జిల్లాకలెక్టర్ శ్రీ ఎన్ యాగంటిశోకలని నిన్న తిరుపతికి వచ్చారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తిరుపతి దేవస్థానం బోర్డుంచ్చే ఆర్థికసహాయాన్ని గురించి బోర్డుఅధ్యక్షులు శ్రీ బి సోమయ్య ప్రభృతులతో ఆయన చర్చించారు. నిఖరవిశాళంగా 5 న్నరలక్షల రూపాయల వార్షికగ్రాంటుగా రెండున్నర లక్షల రూపాయిల్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెల్లించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉత్తర్వు చేయగా అది నిన్న చెల్లించబడింది

మరాట్వాడాలో జాజు పర్యటన

నర్వోదయ సమ్మేళన నిర్ణయాల వివరణ

ఔరంగాబాద్, మే 18

మహాత్మా గాంధీ సన్నిహితుడైనశ్రీ కృష్ణదాసుజాజు శ్రీరాంకిసన్ ధూత్, అచ్యుత్‌రావు దేశ్‌పాండే, రాంగోపాల్ నరేందర్, విజయేంద్ర కాబ్రాలతో కలసి మే 7 నుండి 16 వరకు మరాట్వాడాలో పర్యటించారు.

కార్యకర్తలు, మహిళల సమావేశాలలో ప్రసంగిస్తూ పూరిలో జరిగిన సర్వోదయ సమ్మేళన నిర్ణయాలను శ్రీ జాజు వివరించారు.

ఇంటింటికి భూదానసాహిత్యాన్ని తీసుకొని వెళ్ళి అన్నడం, సంపత్తిదానాన్ని, భూదానాన్ని స్వీకరించడం జరిగింది శ్రీ జాజుకు అనుకోకుండా అన్వస్థత కలగడంవలన జాల్నావద్ద పర్యటనను మధ్యలో నుగించవలసి వచ్చింది

అఖిల హైద్రాబాద్ వ్యాపార మహాసభ

హైద్రాబాద్, మే 18

ద్వితీయ అఖిల హైద్రాబాద్ వ్యాపార మహాసభ ఆగస్టు మాసంలో నిజామాబాద్‌లో జరుగుతుంది.

గత సంవత్సరం సెప్టెంబరులో మొదటి మహాసభ హైద్రాబాద్‌లో జరగడం పాఠకులకు విదితమే.

ప్రతి సంవత్సరం ఒకముండి జిల్లా కేంద్రాలలోనే వార్షికోత్సవాలు జరపాలని మహాసభ నిర్ణయించినది.

అధికార దాహంతో వైషమ్యాలు

సంస్థను బలహీన పరచునని శ్రీ బిందూ

వరంగల్, మే 18

రాష్ట్ర హోంమంత్రి శ్రీ దిగంబరరావు బిందూ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అధికార కృష్ణతో వర్గాలు, వైషమ్యాలు పెంచుకోవలదని, అసంస్థను బలహీనపరచునని కాంగ్రెసు వాదులందరికి విజ్ఞప్తి చేశారు.

కార్యకర్తలలో స్వార్థరహిత సేవాపరత పెంపొందవలెనని, వారుజాతీయ అభివృద్ధికృషిలో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. సంస్థ అభివృద్ధికి అవసరమైనక్రమశిక్షణ, శీలములను పెంపొందించుకోవాలని ఆయనవిజ్ఞప్తిచేశారు

మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ మధుసూదన రావు వందన సమర్పణం చేశారు.

(ఎ-ఎన్-ఎస్)

మద్రాసులో ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులు

ఆగస్టు 15 కు ముందుగా తరలించబడవని ముఖ్యమంత్రి

నెల్లూరు, మే 13

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యిక్కడొక ఇంటర్వ్యూలో మద్రాసులోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను తరలించడం యిప్పుడు జరగదని, ఆగస్టు 15 కు ముందు అవని జరగదని అన్నారు

బెంగుళూరు రేడియో స్టేషన్

బెంగుళూరు, మే 18

ప్రస్తుతం యిక్కడకు 16 మైళ్ళ దూరంలో హోస్కోటవద్ద నిర్మాణంలో వున్న మూడవ 50 కిలోవాట్ బెంగుళూరు బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్ ఈనెల పర్యవసానంలోగానవని ప్రారంభిస్తుంది

ఈ నిర్మాణం త్వరితంగా పూనుకున్నది

14 గురు బిడ్డలతల్లి

చాకలెట్ల బహుమతి

ఫ్లోరెన్స్ జెల్లీ, మే 17

కెనడాలో అందరు స్త్రీల కంటే ఎక్కువమంది పిల్లల్ని కలిగియున్న మిసెస్ రాబర్ట్ కాస్టర్డు ఒక చాకలెట్ల సంస్థ ప్రతినెలా ఒకడబ్బా చాకలెట్లను యిస్తుంది అమెకిప్పటికి 14 గురు పిల్లలు అందు 8గురు బాలురు, 6 గురు బాలికలు. కెనడాలో యింతమంది పిల్లలున్న తల్లులు అరుదు.

శ్రీ కొండాలక్ష్మణ్ పర్యటన

హయిద్రాబాద్, మే 18

హయిద్రాబాదు జిల్లా కేంద్ర సహకారసంఘ అధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ సర్పంచ్‌లు, చామెరగిడ్డ, దౌలతాబాద్, పర్లి, చౌదరిగూడెం మున్నగు గుట్టల్లో, మహబూబ్‌నగర్ జిల్లా ప్రదేశాలలోపర్యటించి హైద్రాబాదుకు తిరిగివచ్చారు.

ఆయాప్రదేశాలలోని జిల్లాపరిషత్ సహకారసంఘాలను సందర్శించి వాటి కార్యకలాపాలను గమనించి సెప్‌ఫండ్ ప్రణాళికలు, భవిష్యత్ కార్యక్రమాలు వివరించారు.

పంజాబ్ రాష్ట్ర పునర్నిర్మాణం

అకాలీ ఆందోళన, ప్రభుత్వ వైఖరి

చండీగఢ్, మే 18

పంజాబ్ విధాన సభలోని ప్రతిపక్షసభ్యుడు శ్రీ కేదార్‌నాథ్ సహగల్ ఒక ప్రకటనచేస్తూ శాసన అకాలీ ఆందోళనను వ్యతిరేకిస్తానని, కాని నిజాదాలపరిధిలోనే ప్రభుత్వచర్యకూ కాకనక సమ్మతంకాదని పేర్కొన్నారు.

సభలోని నిజాదాలు చేయడంపై నిషేధం లేదని ముఖ్యమంత్రి చెప్పినది నిజమే అయితే కాసు ప్రభుత్వాన్ని బలపరుస్తానని ఆయనన్నారు ఈసమస్యను పరిష్కరించడానికి మీరుగా అరెస్టయిన అకాలీ నాయకుల్నికలుసుకోనివ్వవలసిందిగా కాసు ముఖ్యమంత్రిని కోరానని ఆయనన్నారు.

కాసు ముఖ్యమంత్రిని కలవడానికి సెక్రటేరియట్‌కుపోగా విద్యామంత్రి శ్రీ జగత్‌నారాయణ్‌పై ప్రతిపక్షం చెసిన ఆరోపణల్ని వివరించవలసిందిగా తనకొక లేఖ అందజేయబడిందని, తన సమాధానం పంపించవలసిందిగా ముఖ్యమంత్రి కోరారని అన్నారు హైకమాండ్ ఏదో నిర్ణయాన్ని కైరాశే ముందు తమ ఆరోపణల్ని వివరించడానికి ప్రతిపక్షానికి అవకాశమివ్వాలని ఆయనన్నారు

ప్రభుత్వ వివరణ

పంజాబ్ ప్రభుత్వం ఒక వివరణాత్మకమైన ప్రకటనను జారీచేస్తూ రాష్ట్ర పునర్నిర్మాణ సందర్భంలో భావ ప్రకటన, అభిప్రాయాల ప్రచారానికి అందరికీకల హక్కును అణచాలని ప్రభుత్వంఎన్నడూనంకల్పించలేదన్నారు

రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై ప్రభుత్వవైఖరి ఏ విధంగా ఉన్నదీ అప్పుడప్పుడు వివరించబడుతూనే ఉన్నా కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడివున్నది అందువలన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరినిస్పష్టపరచగోరుతున్నది.

రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించిన ఊరేగింపులు, ప్రదర్శనలు నిరోధించబడకుంటే ప్రతి ప్రదర్శనలు ఊరేగింపుల ద్వారా శాంతి భంగం కలిగే ప్రమాదం వుంది

అదేవిధంగా పంజాబ్ రాష్ట్ర పునర్నిర్మాణ విషయమై నిజాదాలుచేయడం ఈ పరిస్థితులలో అప్రక్తతకుదోహదం చేయగలదు ఇదే సమయంలో రాష్ట్రాల పునర్నిర్మాణ విషయమై అభిప్రాయాల్ని ప్రచారంచేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఫలితంగా సమావేశాలపై సామాన్య నిషేధమేమీ వుండదు అట్టి సమావేశాలలో నిజాదాలు కూడ చేయవచ్చును.

ఊరేగింపులు, ప్రదర్శనలు

నిజాదాలపై నిషేధం అనగా ఊరేగింపులు, ప్రదర్శనలకే అనిషేధం వర్తిస్తుందని అధికారవర్గాలు వివరించినవి.

పంజాబ్, పెప్సు ప్రభుత్వాల సమావేశం

ఉభయ రాష్ట్రాలలో శాంతి భద్రతల నిర్వహణ విషయాన్ని చర్చించడానికై పంజాబ్, పెప్సు ప్రభుత్వాల తరఫున ఉన్న అధికారుల సమావేశం జరిగింది. అకాలీల ఆందోళన దృష్ట్యా శాంతి భద్రతల్ని చర్చించారు. పెప్సు ముఖ్యమంత్రి శ్రీ బిష్ణాన్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ భీమ్‌సేన్ సచార్, ప్రధాన కార్యదర్శులు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్స్, పంజాబ్ హోంశాఖ కార్యదర్శి ఈ సమావేశం పలనపెట్టారు. అకాలీ ఆందోళనలో ఏర్పడిన పరిస్థితిని సమర్థవంతంగా అదుపులో పెట్టడానికిగాను ఉభయ ప్రభుత్వాలు సమష్టిగా శాంతి భద్రతల ఏర్పాట్లు చేయాలని నిర్ణయించబడింది

అరెస్టులు

అకాలీ ఆందోళన సందర్భంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నురిమంది అరెస్టయినారు దీనితో యిప్పటికి అరెస్టయినవారి సంఖ్య 63.

గ్రామసరపతి

గ్రామీణ అప్పులు రోటరీ క్లబ్‌లో గోష్ఠి

హయిద్రాబాద్, మే 18

రోటరీ క్లబ్‌లో "గ్రామీణసరపతి"పై జరిగిన గోష్ఠిని కల్వంత్ సింగ్ ప్రారంభిస్తూ సామాన్యమానవునికి ధనం ఉంటేనేగాని భారతదేశంలో అందరూ సుఖజీవనం పొందాలనే ఆశయం నెరవేరదని అన్నారు గ్రామీణ అప్పుల సమస్యను స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించినదని అన్నారు. 1951 లో గోవ్వాలా కమీషన్ విస్తృత పరిశోధనను జరిపి భారతీయకర్షకుని జీవనపరపతానికి తగుసిఫార్సులు చేసింది ప్రభుత్వం అనేక చర్యలుగైకొనినా ఈసమస్య యింకనూ రైతుకు యిబ్బందిని కలిగిస్తున్నది గ్రామీణ అప్పుల తీవ్రతను వివరించి స్టేట్ బ్యాంక్ విస్తాటుఫలితంగా గర్షకుడు ఎక్కువప్రయోజనాన్ని చేకూర్చుకొనగలడన్నారు

శ్రీమతి ఎం ఎఫ్. జస్టబాల్ ప్రసంగిస్తూ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో పరపతి ముఖ్యపాత్రను వివరించినది ఎ ఎన్ గోపాల్. ఉత్పత్తి రహితమైన అప్పుల్ని నిరోధించాలన్నారు

హయిద్రాబాదు భట్టరాజ సంఘం

హయిద్రాబాదు, మే 17

పైనంస్థ ప్రభవ మహానభ 22 మే 1955 ఆదివారము ఉదయము 9 గంటలనుండి హరిజాబిలీలోగల కిషన్ ప్రసాద్ దేవిడిలో జరుగగలదు అధ్యక్షులు శ్రీ గూడాబాలకృష్ణరాజాగారు, ఆయుర్వేదవిశారదప్రారంభకులు శ్రీ ఎం బి మూర్తిరాజాగారు, బి ఎస్ సి (లండన్) ఎం డి. ఆంధ్రదేశ భట్టరాజ సంఘాధ్యక్షులు కార్యక్రమము 22 మే 1955 ఆదివారము ఉదయము 9 గంటలకు ప్రథమ సమావేశము బహిరంగసభ.

1. ప్రార్థన, 2 స్వాగతోపన్యాసము గుండాభట్టు చెన్నమ్మ మహిళా సంఘాధ్యక్షురాలు, 3 ప్రారంభోపన్యాసము శ్రీ ఎం బి మూర్తిరాజాగారు, బి ఎస్ సి (లండన్) ఎం డి 4 అధ్యక్షోపన్యాసము, శ్రీ గూడాబాలకృష్ణరాజ, 5. సందేశములు జాంత్రులు, నాయకులు, ప్రముఖులు 6. సదేక ఓంకారం రఘునాథరాజు బి ఏ. ప్రధానకార్యదర్శి, 7. ఉపన్యాసములు భోజనము-విశ్రాంతి మధ్యాహ్నము 2 గంటలకు రెండవ సమావేశము విషయనిర్ణయసభ శేషలము ప్రతినిధులు మాత్రమే, సాయంకాలము 4-30 గంటలకు మూడవ సమావేశము బహిరంగసభ. 1 ఉపన్యాసములు, 2, తీర్మానములు. 3 నియమావళి, 4 ఎన్నికలు, 5. అభినందనములు, 6 జాతీయ గీతములు

రాత్రి 9 గంటలకు వినోదకార్యక్రమము శ్రీ గోపాలరాజు భట్టు, తదితరులు

23 మే 1955 సోమవారము కార్యకర్తలయ ప్రతినిధులయొక్క సమావేశము.

నూతన వ్యాపారము
రు. 30/- కోట్లకు
మించినది.

1954

వృత్తిలోను, బోనస్ రేట్లలోను
అత్యున్నత దశపొందినది.

బోనస్సులు - యావజ్జీవము రు. 17/8/-
ఎన్‌డౌమెంట్ రు. 15/-
సంవత్సరమునకు రు. 1,000 లకు

హిందుస్థాన్ కో ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి లిమిటెడ్.

హెడ్ ఆఫీసు
హిందుస్థాన్ భవనములు, కలకత్తా- 13.
బ్రాంచి ఆఫీసు 113 స్టేషన్‌రోడ్ హైదరాబాదు (ద)
A A ఫోన్ 4088.

నోటీసు

హైదరాబాదు ప్రభుత్వపు జాగీరుదార్ల ఋణపరిహార బోర్డువారు.

నెంబర్ద్దమా!

పొడిచేటి నారాయణాచారి నెంబర్ద్దమా నెం. 28/1953

బదాం

గండి శ్రీనివాసాచారివగైరా

బదాం చెన్నంపేనరాజుక్క (నరసింగరావు భార్య) సాకిన తాలూకా సిర్సిల్ల, జిల్లా కరీంనగర్.

21 (అలీఖ) ధపాకిందట నీపేరుమీద నోటీసు జారీచేయబడెను. దాని తామీలు కాలేదు కనుక నీ పత్రా సరిగా లేనట్లు తెలియుచున్నది. కాబట్టి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఈ నోటీసు జారీ అయిన తేదీ లగాయతు ఒక నెలలోపల ఫారము నెం- 3 దాఖలుచేయవలెను. మరియు 29 జూన్ 1955 నాడు పగలు 10 గంటలకు బోర్డుయొక్క రెండవ ఇజ్లాస్‌లో హాజరఅయి పైరవీ చేసికొనవలెను లేనిచో నీకు వ్యతిరేకముగా ఏకపక్షికతీర్పు వ్రాయబడును తరువాత నీ అభ్యంతరము అంగీకరించబడదు.

నేడు 14 మే 1955 తేదీన నా సంతకము మరియు కెంపుముద్రతో జారీచేయబడినది.

హనుమంతరావు, మాన్వీకర్,
కార్యదర్శి.

పెండ్లిండ్ల కొరకు
ప్రత్యేకించి నూతన చీరెలు
బెనారస్, బెంగుళూరు, కంచి, కోయంబత్తూరు, నాగపూర్, పోచంపూర్, బొంబాయి, ప్రింటు, జ్లాస్‌పిసెస్, మరియు ఇతర వస్త్రములు
యస్. నరసింలు. క్లాత్ మర్చంటు.
సుల్తాన్‌బజార్. (కోఠివద) హయిద్రాబాదు
A A

నేటిరాత్రి 4వ వారము నేటిరాత్రి
వినోద్ ఫిలిమ్స్ వారి
'రాజ్‌కన్య'
నళినీజయంత్, మనహర్‌దేశాయ్, సుందర్, స్మృతిబిశ్వాస్.
రాయల్ టాకీస్
హయిదరాబాదు.
Screen రాజశ్రీ రిలీజ్.

నంగీతముతో ఉద్భవించిన గొప్ప గాథ
నౌషాద్ గానము ఇదివరకంటె మీకు ఎక్కువ గగుర్పాటులు కలుగజేయును.
సున్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్
"ఉడన్‌ఖటోల"
తా. దిలీప్‌కుమార్, నిమ్మి, సూర్యకుమారి, ఆగ, జీవన్, రూప్‌మాల.
ఈద్ ఆకర్షణీయ చిత్రము
జమ్‌ఉద్ హయిద్రాబాదు. అశోక్ హయిద్రాబాదు.
శ్రీ నివాస్ పిక్చర్స్ బెంగుళూరు రిలీజ్

9వ సంయుక్త వారము
...సారథి చిత్రం...
రోజులు మారాయి
(తెలుగు)
తారలు - నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.
రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.
నేడు 2 ఆటలు - 6_15, 9-30 గం॥
[Cima] ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

8వ సంయుక్త వారం
ప్యారడైజ్ సికింద్రాబాదు.
అంజలివారి
'అనార్‌కలి'
(తెలుగు)
4వ వారం మార్కండేయ వరంగల్.

నేడే విడుదల.
రీగల్ హయిద్రాబాదు.
అంజలి, నాగేశ్వరరావు నటించిన
అంజలివారి
'అనార్‌కలి'
(తెలుగు)
నేడు రెండు ఆటలు



ఉషా

1955

కుటుంబ టైలర్ అండ్ ఇండస్ట్రియల్ మోడల్స్ ఇప్పుడు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

మెసర్స్ ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

కలకత్తా.

హైద్రాబాదు రాష్ట్రమునకు సోల్ ఏజెంట్లు—

నధూలాల్ జ

కింగ్స్‌వే, సికింద్రాబాదు. ఫోన్ 7415.

గన్‌ఫౌండ్రి, హైద్రాబాదు ఫోన్ 5118.

కె వీరయ్య వరంగల్ అండ్ కరీంనగర్
ఎస్ యస్ నుత్కాని, గుల్బర్గా
వాడోకా బ్రదర్స్, రాయ్‌చూర్.
కొకాల్, అండ్ కడ్వాల్.
సర్దార్ దిలీప్‌సింగ్ జాల్నా అండ్ ఔరంగాబాదు
రూప్‌చంద్ జౌరిలాల్, కామారెడ్డి
కె. గంగారామ్, ఆర్‌మూర్.
దేవదాస్ టైలరింగ్‌హౌస్, సైలు.
ఎ షాకూరి హాజీహుసేన్,
జన్నత్‌నగర్.
కనకాబుచ్చయ్య, మహబూబ్‌నగర్
మునిగల్ లక్ష్మయ్య, సూర్యాపేట్
వి ఆర్ తాండ్లి, బిదర్.
చిమన్‌దాస్ రాలుమల్
నిజామాబాదు
భంగెకర్ బంధు, బైజాపూర్.

భీక్‌చెంద్ నంద్రాజ్, కన్నాడ్
ఎం. వి కాశాకెట్టి, ఉద్‌గిర్ అండ్ బిదర్.
కాశిస్టోర్స్, ధీడ్.
ఖాస్సినన్స్, లాతూర్.
వి. గణేశ్‌లాల్ సాన్‌దేడ్,
హింగోలి, పర్లి.
ఎస్. కె పటేల్, ఆదిలాబాద్.
భీమ్‌రావు, నారాయణరావు
పోలావూర్.
శ్రీకృష్ణ బ్రదర్స్, నాగర్‌కర్నూల్
గోవిందలాల్ నందకిషోర్
నారాయణపేట్
వి. బాలకృష్ణయ్య, వనపర్తి.
కె రాములింగమ్, నడాశివపేట్
లడప్ప సురునాథ్‌కట్టాకె, యెలెందు
వి వి పంజరి, ఖుంజెలిగాం.

(A A)

రేపే 3-30 గం॥ గొప్ప విడుదల.

ప్రేమ, సాహసము సంగీతముతో కూడిన చిత్రం.

"హూరె - అరబ్"

తారలు శశికళ, ప్రదీప్‌కుమార్, చిత్ర, గోప్, నజ్జా.
సంగీతము గులాం మహమ్మద్.
నిర్మాత దర్శకులు పి. యస్. ఆరోరా.
ఒకే పర్యాయము

ప్యాలెస్ కమల్

హైద్రాబాదు.

మనోహర్ సిటీటాకీస్

సికింద్రాబాదు. రాయ్‌చూరు.

Trupix ఎ. బి. యఫ్. డి. రిలీజ్

ఈ రోజున

3-30 గం॥ గొప్ప విడుదల.

తస్వీరిస్తాన్ వారి

"సఖి"

తా మధుబాల, షమ్మీకపూర్, ఆషామధుర్, అజిత్, హీరాలాల్, మారుతి.

రాయల్ మినర్వా క్రిష్ణ

గిరిష్ చిత్రా రిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY K. RAMOTHAM MOMBA PUBLICATIONS LTD. AT PRINCESS PRESS, SECUNDERABAD.

అమ్మకపుపన్ను

1955 నవరణ చట్టం

హైద్రాబాద్, మే 18

1955 సంవత్సరపు హైద్రాబాద్ సాధారణ అమ్మకపు పన్ను నవరణ చట్టం (నం 7) 14-5-1955 తేదీ నుంచి అమలులోకివచ్చింది ఈనవరణ చట్టం ప్రధానాంశాలివి

1 జీబ్యూనల్ నియామకం - యే వ్యాపారస్తుడయినా అపీలు ఉత్తర్వుపై అసంతృప్తి చెంది అతడు ఆఉత్తర్వుకు పునర్విచారణ చేయవలసిందిగా కమీషనరుకుకరఖాస్తుపెట్టుకోకపోయినట్లయితే దానిపై జీబ్యూనల్‌కుఅపీలు చేసుకోవచ్చు

2 కొన్ని సరుకులపై ఏకముఖ పన్ను -

ఆ రాష్ట్ర పరిధిలోపై పన్ను విధింపు —

1316 ఫసలీ(1316ఫసలీలో 1 వది) హైద్రాబాద్ అమ్మకాలపన్ను చట్టంయొక్క 2వ సెక్షన్‌లోని 9ఎ క్లాజులో నిర్వచించబడిన అన్నిరకముల రాష్ట్రసారాయిలపై బ్రాందీ, రమ్, విస్కీ లు తప్ప) మొదటి అమ్మకపు సందర్భములో మాత్రమే రూపాయకు మూడు పైసలచొప్పున పన్ను విధింపబడుతుంది ఆ తరువాత వాటినికొని అమ్మేవ్యాపారస్తులందరూ చట్టంలోని 8వ సెక్షన్ సమసరించి లైసెన్సుమాత్రమే పొందవలసి ఉంటుంది

ఆ నల్లమందు, కంజాయి, భంగుపై పన్ను విధింపు —

నల్లమందు, గంజాయి, భంగుపై మొదటిఅమ్మకపు సందర్భంలో మాత్రమే రూపాయకు ఆరుపైసల చొప్పున పన్ను విధింపబడుతుంది ఆ తరువాత వాటిని కొని అమ్మే వ్యాపారస్తులందరూ చట్టంలోని 8 వ సెక్షన్ సమసరించి లైసెన్సు మాత్రమే పొందవలసి ఉంటుంది

ఇ కాయ ధాన్యములు, పప్పు ధాన్యములపై ఏకముఖ పన్ను -

కాయధాన్యములు, పప్పుధాన్యములు, అన్నిరకముల పప్పులు, దంచిన పప్పు, దంచని పప్పులపై ఈక్రింద తెలియపరచినట్లుగా ఒకే సందర్భంలో మాత్రమే రూపాయకు 6 పైసలచొప్పున పన్ను విధింపబడుతుంది.

1 1950 సంవత్సరపు హైద్రాబాదు వ్యవసాయకచట్టాన్ని అనసరించి ప్రవేశపెట్టబడిన ధాన్యం మార్కెటుగాని లేక కాటన్‌మార్కెటులోగాని లేక ఒక మార్కెటులోగాని ఒక వ్యాపారస్తుడు వ్యాపారం చేస్తున్నప్పుడు ఆమార్కెటులో కొంటున్న వ్యాపారస్తుడు

2 ఇతర సందర్భాలలో పట్టాన్ని అనుసరించి పన్నునుంచి ఇతరత్రా మినహాయింపబడనట్టి మొదటి వ్యాపారస్తుడు లేక కాకతాళీయ వ్యాపారస్తుడు రాష్ట్రంలో కొంటున్నప్పుడు

ఆ తరువాత వాటిని అమ్మి కొని వ్యాపారస్తులందరూ చట్టంలోని 8 వ సెక్షన్ సమసరించి లైసెన్సుమాత్రమే పొందవలసి ఉంటుంది

3 లైసెన్సుతీచ్చుట, ఏజంట్ల మినహాయింపు

ప్రముఖ వ్యాపారస్తులతరఫునవారు కొని లేక అమ్మే ప్రతికమీషన్ ఏజంటుకు చట్టంలోని 9 వ సెక్షన్‌క్రింద లైసెన్సు మంజూరుచేయబడుతుంది. కాని ఓవానంగా ఉన్న ప్రముఖ వ్యాపారస్తులతరఫున కాయధాన్యములు, అపరాలు, అన్నిరకముల పప్పులు, దంచని పప్పు, దంచిన పప్పుకు మొదట కొనుగోలుచేసిన కమీషన్ ఏజంటుపై రూపాయకు 6పైసల చొప్పున పన్ను విధించబడుతుంది అయితే ఆ కమీషన్‌ఏజంటు కొనుగోళ్లపై నిర్ణీతశేటు చొప్పున తన ప్రధాన వ్యాపారస్తుని వద్దనుంచి అట్టి పన్నును వాపసు రాబట్టుకొనవచ్చు కమీషన్ ఏజంటు పన్ను చెల్లించిన సందర్భాలన్నిటిలో అదే సరుకులపై ప్రధాన వ్యాపారస్తుని వద్దనుంచి పన్ను తీసుకోబడదు అయితే కమీషన్ ఏజంటుకు ఆతడు అసలు, మొత్తాన్ని చెల్లించినట్లుగా మొదట నిరూపణకావలెను

4 బిల్లులు లేక నగదు మెమోలు వ్రాసిఇచ్చుట

రూ 50 వేలకు మించి వ్యాపారం చేయు ప్రతివ్యాపారస్తుడు కొనుగోలుదారునికి బిల్లుగాని లేక నగదు మెమోగాని వ్రాసిఇవ్వవలెను. యిది అతడు చేయవలసిన విధి అలా వ్రాసిఇవ్వకపోయినట్లయితే అతనికి నిర్ణీత శిక్షలు విధించబడును.

5 అధికారంపొందినప్రతినిధులు:-

వ్యాపారస్తుల తరఫున అధికారం పొందిన ప్రతినిధు అమ్మకం పన్ను అధికారులముందు హాజరగుటకు ఒక రోర్పాటుచేయబడినది

6 చట్టంలోని రెండవ సెక్షన్ షెడ్యూలుకు ఈ దినువ అంశములు చేర్చబడినది దీని ఫలితంగా ఈసరుకులపై రూపాయకు మూడుపైసలచొప్పున విధింపబడే సాధారణ అమ్మకపు పన్నుగాక మొదటి అమ్మకపు సందర్భములో అదనంగా రూపాయకు అరుపైసలచొప్పున పన్ను విధింపబడుతుంది

ఆ తరువాత అమ్మకములపై రూపాయకు 3పైసల సాధారణ రేటుచొప్పున మాత్రమే ఈసరుకులపై పన్ను విధింపబడుతుంది

అ దేశీ సారాయి, ఆ బ్రాందీ, రమ్, విస్కీ మొదలగు రాష్ట్ర సారాయిలు, ఇ విదేశీసారాయి

వివరణ - ఈ అంశంకొరకై "దేశీ సారాయి" "రాష్ట్ర సారాయి" "విదేశీ సారాయి" అను పదాలకు 1316 ఫసలీ 1316 ఫసలీలో 1 వది హైద్రాబాదు అమ్మకాలచట్టం లోని 2వసెక్షన్‌యొక్క 9, 11 క్లాజులలో వరుసగా ఇవ్వబడినఅర్థమేఉంటుంది.

గ్రామవార్తలు

నల్లగొండజిల్లా విద్యార్థులకు తరగతి

నల్లగొండ, మే 18

నల్లగొండజిల్లా విద్యార్థులకుపట్టు పల్లిగ్రామముయందుతరగతి నడిపి పవలయునని అఖిలహైద్రాబాదుస్టూడెంటుయూనియన్ నిర్ణయించింది. ఇది వరకు సూర్యాపేటకాలేజీ పిల్లలతరిగి గ్రామముయందు జరుపవలెనని నిర్ణయింపబడినది కాని కొన్నికారణములవలన అది కొనసాగలేదు ఈ పాఠశాలపట్టిగ్రామముయందు 20 మే 55 నుండి 26 మే వరకు జరుపనిర్ణయింపబడినది శ్రీదేవులపల్లి రామానుజరావుగారు (ఆంధ్రసారస్వత పరిషత్తు) శ్రీ కె వి నారాయణరెడ్డి గారు, ఎం ఎల్. ఏ శ్రీ సి నారాయణరెడ్డి, శ్రీ బూర్గుల నరసింగరావు (అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు) శ్రీ రాజబహద్దూర్ గౌడ్ ఎం పి గారలు ఈ క్లాసుకు పనుపుటకు టీచర్సుగా ఆహ్వానింపబడినారు

ఈ తరగతియందు పాల్గొనుటకుగాను నూర్యాపేట, నల్లగొండ, హుజూర్‌నగర్, మిర్యాలగూడెము, రామన్నపేట, భువనగిరి విద్యార్థులకు అవకాశము కల్గించబడినది ఈ క్లాసు కార్యక్రమముముగిసినతరువాత దుట్టు పట్టుగ్రామప్రజల జట్టులతో ఆటల పోటీలు జరుపబడును

ఉపాధ్యాయుల బరావర్దులు

జనగాము, మే 13

మే 13 వ తేదీన జనగాము తాలూకా ఉపాధ్యాయసంఘ అధ్యక్ష కార్యదర్శులను శ్రీ జి ముత్తారెడ్డి, యస్ నరసింహారావుగారలు జనగాము తాలూకా ఉపాధ్యాయుల పైంబాడ్డ పేపిల్లాలవారి స్థితులను తెలిసికొనుటకుగాను వరంగల్ జిల్లావిద్యాశాఖాధికారిగారి కార్యాలయమునకువెళ్ళిరి శ్రీ వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారిగారు జనగాము తాలూకా ఉపాధ్యాయ మహాసభ సందర్భంలో బాగ్దానంచేసినవర్గీకారము మిక్కిలిశ్రద్ధతో 177 బరావర్దులపత్రనక్కి చేయించి అకౌంటెంటు జనరల్ హయిద్రాబాద్ గారి ఆఫీసుకుపంపు నేర్పాటు గావించిరి.

కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికలు

మిట్టపల్లి, మే 15

మే 14వ తేదీన సిద్దిపేటతాలూకా మిట్టపల్లిగ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి దీనువ కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికైనారు. శ్రీయుతులు జి రామచంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, యం సుదర్శనరెడ్డిగారలు పోటీలేకుండా ఎన్నికాబడినారు

శ్రీయుతులు కొండ పుల్లయ్య, ఫఖురొద్దీన్, అవుసుల బ్రహ్మయ్య, దుండిగళ్ళ తిర్మలయ్య పోటీలోగెల్చిన వీరందరూ కాంగ్రెస్ అభ్యర్థులే పోటీచేసిన స్వతంత్రులందరు ఓడిపోయినారు

కొత్తగూడెం వార్తలు

కొత్తగూడెం, మే 18

కర్మూపరపు తుండు పుల్లెపూలంక లక్షలకొలది వడగండ్లు మే 4వ తేదీన కాందూర్‌పై కురిసినవి. ఈ వడగండ్ల వాన సందర్భంలో పీచినగాలికి పెక్కు ఇండ్లపైగల సాదాకప్పులు ఎగిరిపోయినవి

1955 ఏప్రిల్ ఆఖరువరకు కొత్తగూడెం బొగ్గుగనుల ఉత్పత్తి 45186 టన్నులు

సింగరేణి కాలరీస్ కంపెనీ గనుల కార్మికుల జీతాల కీడలకై రు 10 వేల అంజూరు చేసినది కోల్‌మైన్స్‌లేబర్ వెల్‌ఫేర్ సలహామండలి రు' 40 వేల విలువగల ఎక్స్‌రే యూనిట్‌ను ఇచ్చినది కాలరీ ఆస్పత్రికి

మద్రాసు రాష్ట్ర ద్వితీయప్రణాళిక

రు 200 కోట్లఖర్చుఉండగలదని అంచనా

మద్రాస్, మే 18

మద్రాసు రాష్ట్రపు రెండవ పంచవర్ష ప్రణాళిక రు- 200 కోట్ల వరకు ఉండగలదు- ఈ ప్రణాళిక వివరములు జూలైనెలలో సిద్ధంచేయబడగలవు

రాష్ట్రప్రభుత్వంవద్ద ఇప్పటికే రు. 300 కోట్లస్కీములు కలవు కాని ప్రణాళిక తుదిస్వరూపం రు. 200 కోట్లకన్న తక్కువ ఉండబోదు- ద్వితీయప్రణాళిక గరిష్ఠ పరిమితులు ప్రథమప్రణాళికకన్నా రెండున్నరరెట్లు అధికంగా ఉన్నవి. తొలి ప్రణాళికపై రు. 86 కోట్లు మాత్రమే వ్యయపరచవలసి ఉండెను

ఈ రెండవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తిపై ఎక్కువ వ్యయింపరచబడును న్నది. దీనికై 75 కోట్లు ఖర్చుచేయబడగలవు ఈప్లానులో ప్రధానాన్నీటిగేషన్ స్కీములపై రు-20 కోట్లుకన్యూనకేటాయింపుపై 15 కోట్లు వైద్యప్రణాళికపై గ్యంపై ఇరవైకోట్లు వ్యవసాయంపై 15 కోట్లు పట్టణగ్రామీణ విద్యుదీకరణపై 15 కోట్లు, అడవులపై 3 కోట్లు వ్యయపరచబడగలవు

యు పి-ఐ

కలకత్తా విద్యార్థుల సాంఘిక సేవ

కలకత్తా, మే 18

కలకత్తా విశ్వవిద్యాలయ బోర్డు ఆరోగ్య, ఆర్థికసంఘంచే ప్రారంభించబడి, భారతప్రభుత్వంచే నమోదుచేయబడిన 1000 మంది కలకత్తా కళాశాలల విద్యార్థులు (50 మంది విద్యార్థినులతో సహా) మిడ్నపూర్ జిల్లాగ్రామాలలో సాంఘికసేవా శిబిరాలలో యువకసంక్షేమకృషిని ప్రారంభించారు

ఈ శిబిరాలు కళాశాల విద్యార్థులకు వేసవిసెలవులలో గ్రామసేవచేసే అవకాశాన్ని కల్పించడానికి నిర్వాటు చేయబడినవి కేంద్రప్రభుత్వం దీనికై రూపాయలు 63,000 లను నిర్వాటు చేసింది.

దోపిడిదొంగల హత్య

ఇండోర్, మే 18

మధ్యభారత్ పోలీసులు బీండ్‌జిల్లాలో దోపిడిదొంగలనుఎదుర్కొని రుస్తుం అలీఉత్తం చమర్, ధర్మపాల్ చమర్ లను కాల్చి చంపివేశారు వారి వద్ద కొన్నితుపాకులు రివాల్వర్లు దొరికినవి దొంగిలించబడిన ఆస్తికూడ కొంత వారివద్ద లభ్యమయింది

కానిస్టేబిల్‌పై మానభంగ ప్రయత్నం కేసు

న్యూఢిల్లీ, మే 18

మథురరోడ్ పోలీసుస్టేషన్ కానిస్టేబిల్ అయిన దయారాం అనేవాడు మే 13వ తేదీన తన యింటి ప్రక్క యింటిలోగలఒకబాలికస్నానంచేస్తుండగా స్నానాలగదిలోప్రవేశించి మానభంగంచేయ ప్రయత్నించగా ఆ ప్రక్క నగల స్నానాలగదులలో స్నానంచేస్తున్న మరికొందరు స్త్రీలు బయటికివచ్చి సహాయానికై కేకలు పెడుతున్న ఆ బాలికను రక్షించారని తెలుస్తున్నది

బాలిక తల్లి మేజిస్ట్రేట్ హర్దయాల్‌సింగ్‌ముందు పిటిషన్ పెట్టుకొనగా మేజిస్ట్రేట్ ముద్దాయి మీదు తరఖాస్తు త్రోసివేశారు

ముద్దాయి హైకోర్టులో తరఖాస్తు పెట్టుకొనగోరినందున మేజిస్ట్రేట్ అతను జరిపించి కేసు విచారణను జూన్ 1 కి వాయిదావేశారు (హెచ్ టి)

భారత పారిశ్రామిక ప్రదర్శనం

అమెరికాకు అందరికంటె ఎక్కువచోటు

వాషింగ్టన్, మే 18

ఢిల్లీలో జరుగనున్న పారిశ్రామిక ప్రదర్శనంలో ఈసారి అమెరికాకూడా పాల్గొంటున్నది దీనిలో మిగతాఅనందేశాలకంటే అమెరికన్ ప్రదర్శన ఎక్కువవిస్తీర్ణం ఆక్రమిస్తుంది 1,00,000 చదరపుటడుగుల మేరను అమెరికా కేటాయించుకుంది

ఈసంవత్సరం ప్రపంచంలో జరిగే అన్ని పారిశ్రామిక ప్రదర్శనాలలోకూడా పాల్గొనాలని అమెరికానిశ్చయించుకున్న ప్రకారం అది దీనిలోపాల్గొంటున్నది.

పంజాబ్ విశ్వవిద్యాలయం

చండిఘర్, మే 18

పంజాబ్ విశ్వవిద్యాలయసెనేట్ పదవీకాలాన్ని పొడిగిస్తూ త్వరలో పంజాబ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీచేస్తుందని తెలుస్తున్నది- ప్రస్తుత సెనేట్ పదవీకాలం అక్టోబరు 1 తో ముగియవలసిఉంది.

ఈ ఆర్డినెన్సు ఒక సంవత్సరానికి పరిస్తుంది.

అఖిలహైద్రాబాద్ శారదసేవ సంఘము

హైద్రాబాద్, మే 18

కళాప్రకారంనాడు జరిగిన అఖిలహైద్రాబాద్ 'శారదసేవ సంఘం' కాలనగరములో బి. కృష్ణయాదవగారి అధ్యక్షతలో సమావేశము జరుపబడెను ఆరోజు శారద ఉపసంఘం ఏర్పడెను కడుపరి కాలనగరము యొక్క కార్యవర్గ ఎన్నికకూడ జరిగినది. కార్యవర్గములో ఎన్నికైనవారిపేర్లు శ్రీ కొండవల్లి నర్సింహులు (అధ్యక్షులు) గా, శ్రీ సూనెనర్సింలు (ఉపాధ్యక్షులు) గా, శ్రీ డొక్కమారయ్య (ప్రధానకార్యదర్శి) శ్రీ సూనె గండయ్య (సంయుక్త కార్యదర్శి, కోశాధికారి), శ్రీ డొక్కమూగాశి (కార్యాలయ కార్యదర్శిగా) సభ్యులు: కప్పరి నర్సింహులు, యాదిలి లక్ష్మయ్య, పత్తిముల్లయ్య, సూనెదిన్న నర్సింలు, డొక్క రాములు, చిత్తారి పోచయ్య, సూనె పోచయ్య, కప్పరి పోచయ్య, బాజ పోచయ్య, శిరిగిరి రాజయ్య శిరిగిరి గండయ్య

భూదాన కార్యకర్తల సమావేశం

హైద్రాబాద్, మే 18

డాక్టర్ వి రామకృష్ణారావుగారి అధ్యక్షతన గాంధీభవన్‌లో రేపు భూదాన కార్యకర్తల సమావేశముకలదు సాయంత్రం 6 గంటలకు జరుగగలదు హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరములలో ఈ ఉద్యమము నకు ఎక్కువ ప్రోత్సాహమిచ్చుటకై కార్యక్రమము ఆలోచించబడగలదు

ఈ సమావేశంలోనే పూరి సర్వోదయ సమ్మేళనంలో తీసుకొన్న నిర్ణయాలు నవంబర్ నెలలో ఆచార్య వినోబాభావే ఈ రాష్ట్రానికి రానుండుట మొదలగు అంశాలు చర్చింపబడగలవు (యు-పి-ఐ-)

సికింద్రాబాద్‌లో మురికి నీటి కాలువల నిర్మాణం

సికింద్రాబాద్, మే 18

పాతలన్సర్ లైన్సు వీధి, రాజామండలియార్ వీధులలో గూడ గర్భమురికి నీటి కాలువల్ని రు. 13,500 ఖర్చు అంచనాతోనిర్మించేపథకం సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంచే ఆమోదించబడింది ఈ కాలువలు 6 అంగుళాల వ్యాసరేఖను కలిగివుంటాయి. అవసరమైతే పెద్ద మురికి కాలువల్ని నిర్వాటు చేసి జి. హెచ్ మరియు పాత పెట్టుసూడ వార్డులలో పని ప్రారంభించాలని నిర్ణయించబడింది

పదేండ్లవరకు యుద్ధంరాదు

వివిధనమన్వయలపై "సన్యాసి" జోస్యం

న్యూఢిల్లీ, మే 18

మథురకుచెందిన శ్రీ త్యాగిబాబా భారతీయ సంగీత కళాసమాజ్ యొక్క మాన్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచశాంతికి మెహతాగారి కర్తృత్వంలో చాలాకృషిజరుగునని, అంతర్జాతీయ వ్యవహారాలలో భారతదేశం ముఖ్యపాత్రను వహిస్తుందని చెల్లడించాడు

రానున్న బ్రిటన్ ఎన్నికలలో కార్మిక పక్షం విజయంసాధిస్తుందని ఆయనన్నారు హిట్లరు యిప్పటికీ బతికి ఉన్నాడని, సుభాష్ చంద్రబోస్ మరణం వాస్తవమని అన్నాడు. 10 సంవత్సరాలవరకైనా పెద్దయుద్ధమేదీ రాదని అన్నారు పశ్చిమబెంగాల్ ఎన్నికలలోఅన్నిశాసనసభలలోఇండియాలో స్త్రీలుఎక్కువగా ఎన్నికకావుతారన్నారు. ఆహార ధాన్యాల ధరలుమరింత తగ్గిపోవునని,నాలుగేండ్లలో గోధుమలుమరూపాయికి10కేజీలగా అమ్మబడునని అన్నారు [హెచ్ టి]

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్	మే 18	
ప్రారంభము	34	12
ముగింపు	34	95

నేడే 6-30 గం॥ విడుదల.

ఆడ జన్మ-అంటే ఆపదలు, అపవాదులు కష్టాలు!!

తనపై మోపబడ్డ అపవాదును ధైర్యంగాఎదిరించి తన పవిత్రతను, పాతివ్రత్యమును నిరూపించిన పతివ్రతా శిరోమణీపవిత్ర గాథ!!!

మీ అభిమాన హాస్యనటులు "రేలంగి, జోగారావు, రమణారెడ్డి" మిమ్ములను కల్పించి కడుపుబ్బ నవ్విస్తారు!!!

వి. యస్. పి. వారి ఆడబిడ్డ

తారాగణం రేలంగి, జోగారావు, రమణారెడ్డి, అమర్‌నాథ్, కాంచన్, పుష్పలత, అమ్మాజీ

స్టుడియో వాహిని.

మ్యూజిక్ రాజు.

డైరెక్షన్ ఎ. అప్పరావు, బి ఎ.



చౌదరి వరంగల్.

సాగర్ హైద్రాబాదు

ప్యారమౌంట్ సికింద్రాబాదు

బాక్సాఫీస్ రిలీజ్.

ఈద్ ఆకర్షణీయ చిత్రం

వినోదము ఉత్సాహముకొలువు మనోరంజకమైన గాథ.

ఫిల్మిస్తాన్ వారి ఘనమైన కానుక

'జాగ్రతి'



తా అభిభట్టాచార్య, బిపిన్‌గుప్త, రతన్‌కుమార్, రాజ్‌కుమార్.

దర్శకత్వం - నలేబోస్. సంగీతము - హేమంతకుమార్

దీపక్ మహల్ — హైద్రాబాదు